17వ వార్షికోత్సవం

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు | తిరుపతి

గురువారం | 18 జులై 2024 | పేజీలు 9


## శ్రీవారి సేవలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలసి తిరుమల తిరుపతి దేవస్థానం కలియుగ వెంకటేశ్వరస్వామిని వీఐపీ విరామ సమయంలో దర్శించుకున్నరు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డితో పాటు శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.



### శ్రీకాళహస్తిలో

## శాంతి భద్రతలకు కొదవ లేదు

**సంఘ వ్యతిరేక శక్తులపై ఉక్కు పాదం**

**ప్రముఖ శైవ. క్షేత్రంలో భద్రత కట్టుదిట్టం**

**తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**
శ్రీకాళహస్తి వన్‌టౌన్, టూటౌన్, తొట్టంబేడు, రూరల్, పోలీస్ స్టేషన్‌లను తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు తనిఖీ చేశారు. ఆయా పోలీస్ స్టేషన్‌లలో నమోదైన కేసుల వివరాలు పరిష్కరించిన వివరాలను శ్రీకాళహస్తిలో క్రైం ఏవిధంగా ఉందో డీఎస్పీ ఉమామహేశ్వర రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ సాధారణ తనిఖీలలో భాగంగా తిరుపతి జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లను ఆకస్మిక నిర్వహిస్తున్నామని ప్రస్తుతం ఆయా పోలీస్ స్టేషన్లలో పరిష్కారమైన కేసులను, ఆయా డివిజన్‌లలో క్రైమ్ వివరాలను ఏ విధంగా ఉన్నాయో అడిగి తెలుసుకుంటున్నామని తెలియజేశారు.

శ్రీకాళహస్తిలో శాశ్వత భవనాలు లేని పోలీస్ స్టేషన్‌లకు శాశ్వత భవనాలు ఏర్పాటు చేస్తామని, శ్రీకాళహస్తిలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లు కూడా ఏర్పాటు చేసే విధంగా కార్యాచరణ చేపడతా మని తెలియజేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో శాంతి భద్రతల విషయంలో రాజీ పడాల్సిన అవసరం లేదని సంబంధిత వ్యక్తులను కఠినంగా హెచ్చరించాలని తెలిపారు.



## రహదారులు విస్తరణకు చర్యలు చేపట్టండి

**కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి ఎంపీ గురుమూర్తి వినతి**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**
జిల్లాలో జాతీయ రహదారులు విస్తరణకు అవసరమైన చర్యలు తీసుకొని నూతన రహదారులు నిర్మాణాలు చేపట్టాలని కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీని ఎంపీ గురుమూర్తి కోరారు. జిల్లా పర్యటన నిమిత్తం రేణిగుంట వేమన ఆశ్రయానికి చేరుకున్న కేంద్రమంత్రిని ఎంపీ మర్యాదపూర్వకంగా కలసి జిల్లాలో రహదారులు విస్తరణకు చర్యలు తీసుకోవాలని వినతి అందజేశారు. ఇందులో ప్రధానంగా తిరుపతి సమీపంలోని కాలూరుజంక్షన్ నుండి వయా చెర్లోపల్లి, ఎస్వీ యూనివర్సిటీ, ఎన్టీఆర్ సర్కిల్, రైల్వే స్టేషన్, రామానుజ సర్కిల్ నుండి రేణిగుంట నుండి కి.మి 101/000 నుండి 124/600 రేణిగుంట సమీపంలోని కెఎల్ఎం హాస్పిటల్ జంక్షన్ వరకు నాయుడుపేట బస్సు స్టాండ్ జంక్షన్ కి.మి 182/200 నుండి పండ్లూరు కి.మి 190/600 నగర సరిహద్దుల ద్వారా వెళ్లే మదనపల్లి, నాయుడుపేట జాతీయ రహదారి 71ని అభివృద్ధి చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. ఎకనామిక్ కారిడార్ కనెక్టివిటీ రోడ్డుల ప్రతిపాదనకు సంబంధి జాతీయ రహదారి 16 తడ నుండి జాతీయ రహదారి 71 శ్రీకాళహస్తి వరకు, జాతీయ రహదారి 716ఏ ఉత్తుకోట్టై నుండి జాతీయ రహదారి16 తడ జాతీయ రహదారి16/ఏహెచ్ 45 గూడూరు నుండి జాతీయ రహదారి 716 రాజంపేట వరకు ఉన్న రహదారులని విస్తరించాలని కోరారు. గూడూరు నియోజకవర్గం చిల్లకూరు మండలం చెన్నై-కోల్‌కతా హైవే నుండి తూర్పు కనుపూరు మధ్య సాగరమాల కింద కొత్తగా మంజూరయిన జాతీయ రహదారి-516డబ్ల్యూలో అంకులపాటూరు, రామారెడ్డిపాలెం గ్రామాల వద్ద 12ం300 - 14ం100 కిలోమీటర్ల మధ్య కల్వర్టులు, అండర్ పాస్ వంతెనలు హై-లెవల్ బ్రిడ్జి రామారెడ్డిపాలెం, అంకులపాటూరు వ్యవసాయ నీటిపారుదల చెరువుల కోసం అవాంతరాలు లేని నీటి పారుదల ఉండే విధంగా రహదారి నిర్మాణం

మిగతా 2లో

## కేంద్ర మంత్రికి ఘనస్వాగతం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ఘన స్వాగతం లభించింది. జిల్లా పర్యటనకు విచ్చేసిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి రేణిగుంట విమానాశ్రయంలో రాష్ట్ర రహదారులు, భవనాలు, మౌలిక సదుపాయాలు పెట్టుబడులు శాఖ మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ ఆర్ అండ్ బి కాంతి లాల్ దండే, తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివార్తి నాని, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, ఎయిర్పోర్ట్ డైరెక్టర్ శ్రీనివాస రావు, ప్రోటోకాల్ ఎస్డిసి రాంమోహన్, ఆర్డీఓ శ్రీకాళహస్తి, ఆర్ఓ ఎన్‌హెచ్ ఎఐఆర్.కె సింగ్, రాకేష్ కుమార్ ఏపీ ఆర్ఓ, మోర్త్ విజయవాడ, వి.రామచంద్ర రావు సిఈ, విజయవాడ, పీడి తిరుపతి వెంకటేష్, తిరుపతి ఆర్ అండ్ బి ఎస్ఈ మధుసూధన్‌రావు, మాజీ టీటీడీ సభ్యులు భాను



ప్రకాష్‌రెడ్డి ఘన స్వాగతం పలికారు. అనంతరం కేంద్ర మంత్రి ఎయిర్పోర్ట్ విఐపీ లాంజ్‌లో ఏపీ జాతీయ రహదారులు, హైవే ప్రాజెక్టులపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్షించి, మదనపల్లెకు హెలికాప్టర్‌లో బయల్దేరి వెళ్ళారు. కేంద్ర మంత్రి రాత్రికి తిరుమల చేరుకుని గురువారం ఉదయం ప్రాతః కాల సమయంలో తిరుమల శ్రీవారిని దర్శించుకుని తిరుగు ప్రయాణం కానున్నారు.





## కపిలేశ్వరుని పవిత్రోత్సవాలకు అంకురార్పణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నేటి నుంచి 20వతేదీ వరకు కపిలేశ్వరస్వామి వారి ఆలయంలో జరిగే పవిత్రోత్స వాలకు బుధవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. ఇందులో భాగంగా సాయంత్రం 6గంటల నుండి విఘ్నేశ్వర పూజ, పుణ్యాహ వచనం, అంకురార్పణ కార్యక్రమాలు చేపట్టారు. జూలై 18న పవిత్ర ప్రతిష్ఠ, జూలై 19న గ్రంథిపవిత్ర సమర్పణ, జూలై 20న మహా పూర్ణాహుతి నిర్వహిస్తారు. చివరిరోజు సాయంత్రం 6 గంటలకు పంచ మూర్తులైన శ్రీకపిలేశ్వరస్వామి, శ్రీకామాక్షి అమ్మవారు, శ్రీవిఘ్నేశ్వరస్వామి, శ్రీసుబ్రహ్మణ్యస్వామి, చండికేశ్వరస్వామి వార్లకు తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఏఈఓ సుబ్బరాజు, సూపరింటెండెంట్ కృష్ణ వర్మ, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.


**మండల కేంద్రాల్లో బియ్యం, కందిపప్పు విక్రయ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు**

చిత్తూరు జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు — 5లో

**ప్రజా సమస్యల పరిష్కారానికి గుడ్ మార్నింగ్ తిరుపతి**

8లో — తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు





## ఎస్పీకి ఎమ్మెల్యే ఆరణి శుభాకాంక్షలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఎల్ సుబ్బారాయుడు కు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పి ఎల్.సుబ్బరాయుడును ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రోడ్డుపైనే మురుగునీరు.. పట్టించుకోని పంచాయతీ అధికారులు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని చారాల గ్రామ పంచాయతీ ఎస్సీకాలనీ నందు గత కొద్దిరోజులుగా రోడ్డు పైనే మురుగునీరు ప్రవహిస్తుంది. వార్డు మెంబర్ ఎక్కడుందో తెలియదు.అదే దారిన తిరుగుతున్న సర్పంచ్ పట్టించుకున్న దాఖలా లేదు.ఈ విధముగా ఉంటే ప్రజా రోగ్యం ఎలా ఉంటుందో ఊహించండి. మురికి నీరు ఎందుకు రోడ్డుపైకి వదులు తున్నారని అడిగితే మీ ఇంటి ముందుకు వస్తున్నాయా? అంటూ గొడవలు చేస్తున్నారు. కావున సంబందిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుచున్నారు.

## డీఎంహెచ్‌ఓ ఆకస్మిక తనిఖీ



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ప్రభావతి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యుల హాజరు సిబ్బంది పనితీరును పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలు, మందుల స్టాకు, వ్యాక్సిన్ స్టాక్ పరిశీలించారు. క్షేత్రస్థాయిలో, సచివాలయ స్థాయిలో మాతా శిశుసంరక్షణ సేవలు, గర్భవతులకు, బాలింతలకు అందుతున్న సేవలు ఆరోగ్య కార్యక్రమంలో వెనక బడకుండా ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా స్థాయిలో మంచిగ్రేడ్‌లో ఉంచాలని, గ్రామాలలో అంటువ్యాధులు ప్రభలకుండా,మాతృశిశు మరణాలు సంభవించకుండా ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు అంకితభావంతో పనిచేయాలని,సూపర్ వైజర్స్, సిబ్బంది ప్రతిరోజు ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీల పనితీరును పరివేక్షించాలని అన్నారు. మందుల స్టాక్ గది,కాన్పుల గది,రక్తపరీక్షల ల్యాబోరేటరీని,వ్యాక్సినేషన్ గదిని పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో పాడుబడ్డ భవనాలను తొలగించడానికి వచ్చిన ప్రపోజల్స్‌ను పరిశీలిస్థామన్నారు. ప్రవేటు వాహనాలను ఆసుపత్రి ఆవరణలో ఉంచకూడదని హెచ్చరించారు.

## తిరుమలకు చేరుకున్న కేంద్రమంత్రి



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలోని వకుళ అతిథి గృహానికి చేరుకున్న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి పుష్ప గుచ్ఛమిచ్చి ఈఓ శ్యామలరావు, జెఈఓ వీరబ్రహ్మాంలు స్వాగతం పలికారు. గురువారం ఉదయం స్వామివారిని దర్శించుకోనున్నారు.

## మతిస్థిమితం లేని వ్యక్తిని కాపాడిన పోలీస్‌లు



**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండలం దుగరాజపట్నంలోని శ్రీనివాసులు అనే మతిస్థిమితంలేని వ్యక్తి వాటర్‌ట్యాంక్ ఎక్కి ప్రజలను భయభ్రాంతులకు గురి చేయగా స్థానిక ప్రజలు వాకాడు ఎస్సై పవన్ కుమార్‌కు సమాచారం అందించారు. వెంటనే కానిస్టేబుల్ సురేష్‌ను దుకరాజపట్నం సంఘటన స్థలానికి పంపారు. మతిస్థిమితంలేని శ్రీనివాసులును కానిస్టేబుల్ చాకచక్యంగా అతనితో మాట్లాడి ట్యాంక్ పైనుంచి కిందకు దింపి వారి కుటుంబ సభ్యులకు అప్పచెప్పారు. ఇకనైనా ఆయనను జాగ్రత్తగా చూసుకోవాలని కానిస్టేబుల్ సురేష్ వారికి సూచించారు.

## ఘనంగా ఎస్‌కె.బాబు జన్మదిన వేడుకలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నగరపాలక సంస్థ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు ఎస్కే.బాబు జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. దొడ్డాపురం వీధిలో దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన సంబరాలు జరుపుకున్నారు. ఎస్కే.బాబును వైఎస్‌ఆర్సీపీ నేత తిమ్మారెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, కార్పొరేటర్లు, పార్టీ నేతలు శాలువలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. భగవంతుడి ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దొడ్డ రెడ్డి ప్రవళికారెడ్డి, దొడ్డ రెడ్డి మునిశేఖర్రెడ్డి, నరసిం ఆచారి, అనిల్ కుమార్, డాక్టర్ అనీష్ రాయల్, టౌన్ బ్యాంక్ చైర్మన్ కేతం జయ చంద్రా రెడ్డి, డిష్ చంద్ర, వెంకటేశ్ రాయల్, మల్లం రవి, దేవదానం, గీతా యాదవ్, అరుణ్ యాదవ్, విజయ నాయుడు, గల్లా కవిత, విజయ లక్ష్మి, దూది శివ రాయల్, తులసి యాదవ్, వైకాపా నేతలు తదితరులు పాల్గొన్నారు.



# రహదారులు విస్తరణకు చర్యలు చేపట్టండి

(మొదటిపేజీ తరువాయి)

ఉండాలని మరో ప్రతిపాదన మంత్రికి వివరించారు. గూడూరు నియోజకవర్గం చిల్లకూరు క్రాస్ రోడ్ నుండి తూర్పు కనుపూరు జాతీయ రహదారి-516 డబ్ల్యూ వరకు నాలుగు లైన్ల రహదారిలో 2o910 కి.మి నుండి 2o990 కి.మి, 3o730 కి.మి నుండి 3o810 కి.మి మరియు 4o120 కి.మి నుండి 4o320 కి.మి వరకు హైలెవల్ వంతెనల నిర్మాణం చేపట్టాలని కోరారు. ముత్యాలపాడు చెరువు నుండి వరద నీరు ఆయకట్టు భూములపై ప్రవహిస్తూ పంబలేరు నదిలో కలుస్తుందని పారిచెర్లవారిపాలెం, ముత్యాలపాడు గ్రామాల మధ్య భారీ చెరువుల కారణంగా వరద నీరు వ్యతిరేక దిశలో ప్రవహిస్తుందని, అడ్డంకులు లేకుండా వరద నీరు ప్రవహించేందుకు ప్రతిపాదిత రహదారి ద్వారా 36,834 క్యూసెక్కుల విడుదల చేయడానికి 4o120 కి.మి నుండి 4o320 కి.మి మధ్య తగిన వంతెనలు నిర్మించాలని కోరారు. నాయుడుపేట నుండి తూర్పు కనుపూరు వరకు ప్రతిపాదిత జాతీయ రహదారిపై 64.950 కి.మి మరియు 68.790 కి.మి వద్ద లైట్ వెహికల్ అండర్ పాస్‌ని పెద్ద వాహనాలు వెళ్లే విధంగా వెహికల్ అండర్‌పాస్‌గా వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రాయలసీమ ప్రజల చిరకాల వాంఛ నీటి సమస్యకు కీలక పరిష్కారం సిద్ధేశ్వరం బ్యారేజి సాకారం కావడం కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారిలో భాగంగా కృష్ణా నదిపై తీగల వంతెనను రూపొందించింది. దాని స్థానంలో బ్రిడ్జి కం బ్యారేజి నిర్మాణం చేపడితే 50 టియంసిల నీరు నిల్వ కావడం వల్ల పోతిరెడ్డిపాడు ద్వారా సీమ ప్రాజెక్టులకు నీరు లభ్యత సాధ్యం అవుతుందని, రాయలసీమ మేధావుల ఫోరం తరపున కేంద్ర మంత్రికి సిద్దేశ్వరం అలుగు ప్రాధాన్యతను వివరించారు. ఇలా జిల్లాలో నూతన రహదారుల ప్రతిపాదనలు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లారు. వీటిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి వీటన్నిటిపై పూర్తిగా అధ్యయనం చేసి సాధ్యా సాధ్యాలని అధ్యయనం చేయాలని తెలియజేసారు.

## గోవిందధామం సేవలు వెలకట్టనివని : ఎమ్మెల్యే

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

ప్రపంచవ్యాప్తంగా కరోనా మహమ్మారి విలయతాండవం చేసిన సమయంలో చనిపోయిన వారి మృతదేహాలను ఎంతో సాహసోపేతంగా సాంప్రదాయ బద్ధంగా కర్మక్రియలను నిర్వహించిన గోవిందధామం సేవలను వెలకట్టనివని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కొనియాడారు. బుధవారం తిరుపతి-కరకంబాడి మార్గంలోని గోవింద ధామం (ఎల్పిజి ఆధారిత స్మశాన వాటిక) 2024-25 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా



ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, నగరపాలక సంస్థ కమిషనర్ అతిథి సింగ్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాప్రస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో గోవిందధామం తిరుపతి నగర పరిసర ప్రాంతాల ప్రజలకు కరోనా సమయంలో ఎంతో ఉపయోగంగా నిలిచిందని, ఇటువంటి గొప్ప ఆవిష్కృత ఆలోచనకు బీజం వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు జి.నాగరాజు, ఉపాధ్యక్షులు వెంకటేష్, కోశాధికారి బి.గోపీనాథ్ రెడ్డి, సహకార్యదర్శి ఎన్.రామశేఖర్, రామ్మోహన్ రెడ్డిలను ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. గోవిందదామంకు వచ్చేప్రజలకు భోజనవసతి కల్పించేందుకు అవస రమైన స్థలాన్నితమకు ఇప్పించాలని ఎమ్మెల్యేని పాలకమండలి కోరింది. పాలకమండలి వినతిని త్వరలో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టెంకాయల దామోదరం, హేమచంద్ర, మునగ నాగేశ్వరరావు, మట్టా పురుషోత్తం రెడ్డి, కాయం వెంకటరత్నం, నైనార్ మహేష్ యాదవ్, బండ్ల లక్ష్మీపతి రాయల్, ఆల్వార్ మురళి, నీలాద్రి, దినేష్, వంశీ పాల్గొన్నారు.

## ఘనంగా ఏకలవ్యుని జయంతి వేడుకలు

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఎరుకుల ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఏకలవ్యుని జయంతి వేడుకలు శ్రీకాళహస్తి మండలం అక్కుర్తి గ్రామంలో ఏకలవ్యుని జయంతి తొలిఏకాదశి సందర్భంగా ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. సదరు కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసా సుబ్రమని రామయ్య, దాసా డిస్ట్రిక్ట్ ప్రసిడెంట్ తిరుపతి, అనగాని కృష్ణయ్య గౌరవాధ్యక్షురాలు తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి మండల ప్రసిడెంట్ దాస వెంకటయ్య, పొన్నయ్య, శ్రీనివాసులు, కుంబా విజయ్, కట్టా నాగయ్య, గోపాలకృష్ణ, దాస చాలపతి, కుంబ జగదీష్, దాస మునసామి, దాస శ్రీనివాసులు, దాస నాగయ్య, దాస కాటయ్య, శివా, దాస చిన్నరత్నయ్య, దాస చంగాల్రాయులు, కట్టా కమలమ్మ శ్రీకాళహస్తి మండలం అధ్యక్షురాలు రెడ్డి, అక్కుర్తి కాలనీ వాసులు అందరూ సదరు కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు.



# శ్వేత పత్రంతో ప్రజలకు భరోసా

### వైసీపీ అక్రమాలను ప్రజలకు వివరిస్తాం
### నియోజకవర్గ ఇన్‌చార్జ్ సుగుణమ్మ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

గత ఐదేళ్ల వైసిపి పాలనలో జరిగిన అక్రమాలపై ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు శ్వేత పత్రం విడుదల చేసి ప్రజలకు భరోసా కల్పించారని, ప్రజలందరికీ భరోసా ఇస్తూ ఆగస్టు నుంచి వైసిపి ప్రభుత్వంలో జరిగిన అక్రమాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరించి వారికి భరోసా కల్పిస్తామని తెలుగుదేశం పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి సుగుణమ్మ హామీ ఇచ్చారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వ హాయంలో రాష్ట్ర వ్యాప్తంగా లక్షా 75 వేల ఎకరాల వివిధ రకాల భూమిని వివిధ రూపాల్లో కబ్జా చేశారన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పుంగనూరు నియోజకవర్గంలో 982 ఎకరాల భూమి కబ్జా గురైందని వివరించారు. అలాగే 10,000 ఎకరాల ఇంటి స్థలాన్ని కబ్జా చేశారని, 950కోట్లు దోచుకున్నారని విమర్శించారు. ప్రజా సంక్షేమ పాలన అందిస్తారని ఓటేసిన ప్రజానీకానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మోసం చేసి చూపించిందన్నారు. 164 సీట్లతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పాలన అందించడానికి నెల రోజుల్లోనే ప్రణాళిక అబద్ధంగా అడుగులు వేస్తున్నారని చెప్పారు. ప్రజల పాలిట శాపంగా మారిన నల్ల చట్టం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయడం జరిగిందన్నారు. ప్రజలకు ఉపయుక్తంగా ఉండే ఇసుక ఫ్రీ విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. గత ప్రభుత్వ హాయంలో జరిగిన అక్రమాలను వెలికి తీసి వాటికి



బాధ్యులను చట్టపరంగా శిక్షిస్తాం అన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజలకు జవాబు దారీతో పాలన అందిస్తున్నారని చెప్పారు. వివిధ రూపాలలో వైసిపి ప్రభుత్వం అక్రమాలకు పాల్పడుతూ ప్రజాధనాన్ని దోచుకున్నారని తిన్న ప్రతి రూపాయిని కక్కించి రాష్ట్ర ఖజానాలో జమ చేస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర నాయకులు బుల్లెట్ రమణ, సూర సుధాకర్ రెడ్డి, నగర అధ్యక్షులు వట్టికుంట శంకర్ నారాయణ, ఊట్ల సురేంద్ర నాయుడు, కంకణాల రజనీకాంత్‌నాయుడు, మేడికుర్తి విశ్వనాథం, నాయకులు మన్యం శ్రీనివాసులు, ఆముదాల తులసిరామ్, ముని కృష్ణ, రామకృష్ణ, సుబ్బారావు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా ధ్వజారోహణ



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని పరమాల గ్రామంలో వున్న ద్రౌపతి సమేత ధర్మరాజు స్వామి వార్షిక మహాభారత ఉత్సవాలు ఈరోజు తొలి ఏకాదశి గడియాల్లో ఉదయం 4:30 నుండి 5:30గంటల మధ్య బ్రహ్మముహూర్తంలో ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్‌స్వామీజీ ఆధ్వర్యంలో ధ్వజారోహణంతో వైభవంగా ప్రారంభ మయ్యాయి. ఆచార్యుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాలు, భక్తుల నడుమ గరుడ చిత్రంతో కూడిన ధ్వజపటాన్ని ధ్వజస్తంభంపై ప్రతిష్ఠించారు. అనంతరం పాండవులకి, కృష్ణుడుకి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులకి తీర్ద ప్రసాదాలు అందించారు. ఈ క్రతువు ఉబయదారులుగా ఏకవీర సేవాఫౌండేషన్ వారు నిర్వహించారు. ఈకార్యక్రమంలో రోసిరెడ్డి, ప్రవీణ్, సదా, మురగారెడ్డి పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగర్ మండలం ముక్కరవాని పల్లి పంచాయతీ పరిధిలో ఉన్న దాసరినత్తం గ్రామం నుండి జి.జ్ఞాన ప్రకాష్ రెండవ వర్ధంతి సందర్భంగా తండ్రి లోకనాథం నాయుడు, తల్లి గుణవతి, అవ్వ ఆదిలక్ష్మి మీరు రాస్ వృద్ధాశ్రమం నందు అన్నదానం, పండ్లు, స్వీట్ ఏర్పాటు చేయడం జరిగింది.

## నరసింహస్వామి ఆలయంలో ఏకాదశి పూజలు



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ స్కంద పుష్కరిణి వద్ద సమీపంలో వెలసిన నరసింహస్వామి ఆలయంలో ఏకాదశి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## మీడియాను దూషించిన ఎ2 దిష్టిబొమ్మ దహనం

**తిరుపతి కల్చరల్, మేజర్‌న్యూస్:** ఓ అధికారిణీతో వివాహేతర సంబంధం ఉందని, వైసీపీ నేత విజయ్‌సాయి రెడ్డిపై మీడియాలో వచ్చిన వాస్తవాలపై ఎ2 నిందితుడు ఖండన ఇవ్వకుండా మీడియానే నోటికొచ్చినట్లు దూషించడం బాధాకరమని స్థానిక నాలుగు కాళ్ల మండపం వద్ద బుధవారం సాయంత్రం విజయ్‌సాయి రెడ్డి దిష్టిబొమ్మను ప్రెస్‌క్లబ్ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్‌ల ఫోరంతో పాటు ప్రజా నేతలు దహనం చేశారు. ముందుగా స్థానిక మహా టీవీ సిబ్బంది ఆధ్వర్యంలో విజయసాయి రెడ్డి డౌన్ డౌన్ మీడియాకు ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విజయ్‌సాయి రెడ్డి బెయిల్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు, మాజీ కార్యవర్గం ప్రతినిధులు, సీనియర్‌ఫోటోగ్రాఫర్స్ కాళహస్తి గిరిబాబు, భాస్కర్, భాగవతుల శ్రీనివాసులు, చిన్నపత్రికల ఎడిటర్స్ సంఘం ఉపాధ్యక్షులు కోలా లక్ష్మీపతి, టీడీపీ నేతలు చినబాబు, నాదెండ్ల ప్రసాద్, ఏపీజేఎఫ్ ప్రధాన నేతలు ఆంధ్రనాడు సంపాదకులు హరిబాబు, ఎం.ప్రవీణ్‌కుమార్, గల్లామహేష్, మురళీకృష్ణ పాల్గొన్నారు.



## టీటీడీ జేఈఓను కలిసిన చిట్టిబాబు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** టీటీడీ జేఈఓగా నూతనంగా నియమితులైన వెంకయ్య చౌదరిని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి భీమినేని చిట్టిబాబునాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో కలిసి సన్మానించి సత్కరించారు. జేఈఓగా నియమితులు కావడం పట్ల చిట్టి బాబు నాయుడు అభినందనలు తెలిపారు.

## చిన్న శేష వాహనంపై ఊరేగిన ద్రౌపతి అమ్మవారు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో తిరునాళ్లు సందర్భంగా బుధవారం ఉదయం ఉదయం ఆలయంలో స్వామి అమ్మవార్లకు అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి పుష్కరి నుంచి తీర్థం తీసుకొని అభిషేకం నిర్వహించారు. రాహుకాలం పూజలు కుంకుమార్చన నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రెడ్డమ్మ భాగవతాధారిని వారిచే ద్రౌపతి వస్త్రాభరణం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఉభయ దాతలు క్షత్రియ కులస్తులు నిర్వహించారు. రాత్రి వీధి నాటకం వెంకటేశ్వర నాటక కళామండలి కిరణ్ కుమార్ బృందం పస్రాపర్ణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సోమనాథ్, ప్రధాన కార్యదర్శి హరికుమార్, కమిటీసభ్యులు భక్తులు పాల్గొన్నారు.



# సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన బ్రాంచ్ ప్రారంభం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని పిచ్చిరెడ్డితోపు నందు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన బ్రాంచ్‌ను బుధవారం బ్యాంక్ జనరల్ మేనేజర్, జోనల్ హెడ్ దారాసింగ్‌నాయక్ రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. అక్కడ వేదపండితులు ఆధ్వ ర్యంలో జరిగిన పూజ కార్యక్రమంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. బ్యాంక్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దారా సింగ్ నాయక్‌ను బ్యాంక్ అధికారులు పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాయుడుపేట పట్టణం శరవేగంగా అభి వృద్ధి చెందుతున్న నేపథ్యంలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలు ఖాతాదారులకు మరింత చేరువ చేయాలన్న ఆలోచనతో నాయుడుపేటలో తమ 5180 బ్రాంచ్‌ను



ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వ్యాపార పరంగా కూడ బ్యాంకులో ఖాతా దారుల సంఖ్య మరింత పెరిగిందన్నారు. బ్యాంక్ సేవలను వినియోగించుకుంటున్నారన్నారు. నాయుడుపేటలో సెంట్రల్ బ్యాంకు ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నదే తమ అభిమతం అన్నారు. బ్యాంక్ ప్రధానవ్యాపారం డిపాజిట్లు తీసుకోవడం, వినియోగదారులకు అప్పుగా ఇవ్వడం, పెట్టుబడులు పెట్టడం క్రెడిట్ కార్డుల డెబిట్‌కార్డుల క్యాష్ మేనేజ్ మెంట్, రెమిటెన్స్ సర్వీసులు, కలెక్షన్ సర్వీస్‌లతోసహా వినియోగదారులకు విస్తృతశ్రేణి సాధారణ బ్యాంకింగ్‌సేవలు అందిస్తున్నామన్నారు. బ్యాంకు థర్డ్‌పార్టీ ఇన్సూరెన్స్ బీమా పాలసీలు, మ్యూచువల్ ఫండ్‌లను ఏజెన్సీ ప్రాతిపదికన పంపిణీ చేస్తుందన్నారు. వ్యవసాయ బ్యాంకింగ్ వ్యాపారంలో పెట్టుబడి కోసం రైతులకు ప్రత్యక్ష ఆర్థిక సహాయం అందించడంతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధి, వ్యవసాయపనిముట్లు సరఫరా దారులకు రుణానికి పరోక్ష ఫైనాన్సింగ్ అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ వెంకటేశ్వరరావు, రిటైర్డ్ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, బ్యాంక్ మేనేజర్ రమేష్ బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోండి

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గుడి పేరుతో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మిస్తున్న అక్రమ కట్టడాలు అడ్డుకోవాలని విఘ్నేశ్వరపురం ప్రాంతవాసులు గూడూరు పురపాలక కమిషనర్ వెంకటేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. విఘ్నేశ్వరపురం నివాసి వేమసాని సందీప్ మాట్లాడుతూ విఘ్నేశ్వరపురం వాటర్ ట్యాంక్ సమీపంలో తమతోపాటు 5 మంది నివాసాలు ఉన్నాయని ఆ నివాసాలకు ఉన్న చిన్న దారిని సైతం బొబ్బిలి లక్ష్మి, బొబ్బిలి హరి, బొబ్బిలి యుగంధర్ అని వారు ఆక్రమించి తమకు దారి లేకుండా చేయడమే కాకుండా ప్రభుత్వ స్థలాన్ని సైతం ఆక్రమించి దుకాణాలు నిర్మించాలని ప్రయత్నాలు జరుపుతుండగా తాము ఇదేమిటని ప్రశ్నించామని దానికి వారు మూకుమ్మడిగా తమపై దౌర్జన్యానికి దిగడంతోపాటు దుర్భాషలు ఆడారని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా ఎదురుగా ఉన్న వినాయకుని స్వామి గుడి స్థలాన్ని సైతం ఆక్రమించి మరో గుడి పేరుతో అక్రమ కట్టడాన్ని నిర్మించాలని ఆలోచనలో ఉన్నాంని ఈ విషయమై పురపాలక కమిషనర్ కు వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. స్పందించిన కమిషనర్ ఆర్ అండ్ బి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అక్రమ కట్టడాలను అడ్డుకుంటామని తెలిపారు అధికారులు తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మణి, బాలు, నాని, కిరణ్, శివ, తేజ, సాయి, రవి, నాగార్జున, గోపి, శేఖర్, వంశీ, కార్తిక్, ముత్యాలు, హరి, ఉదయి, కరిముల్లా, నాగార్జున, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గున్నారు.



## 22 నుంచి ప్రసన్న వేంకటేశ్వరస్వామి పుష్పయాగం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జూలై 22 నుంచి శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైభవంగా పుష్పయాగం జరుగనుంది. ఇందుకోసం జూలై 21న సాయంత్రం 6.30 గంటలకు అంకురార్పణ నిర్వహిస్తారు. ఆలయంలో జూన్ 17 నుండి 25వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగిన విషయం విదితమే. ఈ ఉత్సవాల్లో ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా జూలై 22న ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారికి స్నపన తిరుమంజనం చేపడతారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 2.40 నుండి సాయంత్రం 5 గంటలవరకు పుష్పయాగం కన్నుల పండుగగా నిర్వహిస్తారు. ఇందులో పలురకాల పుష్పాలతో స్వామివారికి అభిషేకం చేస్తారు. ఆ తరువాత తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు.

## విజయ్ సాయి రెడ్డి బెయిల్ రద్దు చేసి అరెస్టు చేయాలి..!

### కుప్పం ప్రెస్‌క్లబ్ జర్నలిస్టుల డిమాండ్

**కుప్పం, మేజర్‌న్యూస్:** రాజ్యసభ సభ్యుడు విజయ్ సాయి రెడ్డి బెయిల్ రద్దుచేసి వెంటనే అరెస్టు చేయాలని కుప్పం ప్రెస్‌క్లబ్ జర్నలిస్టులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి, కుప్పం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుప్పం ప్రెస్‌క్లబ్ జర్నలిస్టులు స్థానిక బస్టాండ్ సర్కిల్‌లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు ఘటించారు. అనంతరం రాజ్యసభ సభ్యుడు విజయ్‌సాయి రెడ్డి మీడియాపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసన చేపట్టారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధిగా ఉండి మీడియా పట్ల విజయసాయిరెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం అత్యంత దురదృష్టకరమని అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పక్కనపెట్టి కొంతమంది తామే రాజ్యాంగాన్ని



రచించుకుని వ్యవహరిస్తున్నారని మీడియా ప్రతినిధుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంపీ విజయసాయిరెడ్డిపై కేసు నమోదు చేసి ఆయనను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా సీబీఐ విజయ సాయి రెడ్డి బెయిల్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కుప్పం ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి అస్గర్ మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో జర్నలిస్టుల సంక్షేమాన్ని పట్టించుకోకపోగా అధికారం కోల్పోయిన ఫ్రస్టేషన్లో కూడా జర్నలిస్టులను రారా, పోరా అంటూ ఏకవచనంగా మాట్లాడి జర్నలిస్టులను కించపరచడం విజయ్‌సాయి రెడ్డికి తగదన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా ఏపీజేఎఫ్ ప్రధాన కార్యదర్శి లక్ష్మీపతి మాట్లాడుతూ మీడియాపై రాజ్యసభ సభ్యుడు విజయ్‌సాయి రెడ్డి మీడియాపై చులకనగా మాట్లాడటం ఆయన సభ్యతకే వదిలేస్తున్నామని, ఇలాంటివి మరో సారి పునరావృతం అయితే జర్నలిస్టులు తగు రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఇప్పటికైనా విజయ్‌సాయి రెడ్డి మీడియా మిత్రులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహా టివి భూపతి, టీవీ5 శివ, ఏబీఎన్ శ్రీనాథ్, ఐన్యూస్ కుమార్, వార్త ఆనంద్, ఉదయం లక్ష్మీనారాయణ, ప్రజాశక్తి కిరణ్ కుమార్, బి ఆర్ కే న్యూస్ హరి, రాజ్ న్యూస్ ప్రశాంత్, ఆర్టీఐ ఎక్స్‌ప్రెస్ ఖలీం, 3 న్యూస్ తరుణ్, బిగ్ టీవీ మురళీ, తేజన్యూస్ తేజ్‌కిరణ్, స్వతంత్ర టీవీ దుర్గప్రసాద్, ఈనాడు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# విజయం కోసం కష్టపడ్డ కార్యకర్తలకు అండగా ఉంటా

- నష్టపోయిన కార్యకర్తలకు న్యాయం
- పంచాయతీలో సమష్టిగా తీసుకునే నాయకులు నిర్ణయమే ఫైనల్
- నాయకుల సమీక్షలో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి
- భారీగా టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్న నాయకులు

**వి.కోట, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ కార్యకర్తలకు అండగా ఉంటామని పలమనేరు ఎమ్మెల్యే ఎన్.అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. వి.కోటలో బుధవారం ఆయన మండల ముఖ్య నాయకులతో ఓ ప్రైవేట్ కన్వెన్షన్ హాలులో ఎన్నికల ఫలితాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో తన గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానని పార్టీ కోసం పనిచేసి కష్టంతోపాటు నష్టాలను చవి చూసిన కార్యకర్తలను ఆర్థికంగానూ ఆదుకునేందుకు కృషి చేస్తామన్నారు. గతానికి భిన్నంగా ఈ దఫా పరిపాలన ఉంటుందని పంచాయితీల వారీగా నాయకులు సమష్టిగా తీసుకునే నిర్ణయం మేరకే స్థానికంగా పనులు జరుగుతాయన్నారు. కాబట్టి నాయకులందరూ ఏకమై సమష్టిగా నిర్ణయాలు చేయాలని సూచించారు. ఇక మనపై భరోసాతో ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు సైతం న్యాయం చేసేలా నాయకుల పనితీరు ఉండాలని అన్నారు. అనంతరం పంచాయతీల వారీగా ఎన్నికల ఫలితాలపై సమీక్ష నిర్వహించి కొన్ని బూత్‌లలో మెజారిటీ రాకపోవడానికి గల కారణాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.

**భారీగా టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్న నాయకులు**

ఎన్నికల్లో అమరనాథ రెడ్డి ఎమ్మెల్యేగా గెలవాలని ఆకాంక్షిస్తూ పలువురు నాయకులు చేసుకున్న మొక్కుబడిలో భాగంగా 600 టెంకాయలను కొట్టి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం నాయకులు ఈ మొక్కుబడి కార్యక్రమాన్ని చేపట్టారు.తొలుత ఎమ్మెల్యే టెంకాయను కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించగా పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు ఏ.ఎం.రంగనాథ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర నాయుడు, పది పంచాయతీల క్లస్టర్ ఇంచార్జ్ రాంబాబు నాయుడు, సీనియర్ మైనారిటీ నాయకుడు ఇక్బాల్, మాజీ జెడ్పిటిసి విశ్వనాథ్, కొంగాటం చంద్రారెడ్డి, దిరాజ్, శబరీష్ జనసేన నాయకుడు పొట్టు భాస్కర్, తెదేపా సీనియర్ నాయకుడు గుణశేఖర్, సర్పంచ్ విశ్వనాథ్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, లక్ష్మణ్ చౌదరి పాల్గొన్నారు.







# ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేలా పార్కుల నిర్వహణ చేయండి

- నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు : కమిషనర్ అదితి సింగ్

**తిరుపతి నగరపాలక సంస్థ, మేజర్‌న్యూస్:** నగరంలోని పార్కులు ప్రజలకు ఆహ్లాదాన్ని, ఆరోగ్యాన్ని అందించేలా నిర్వహణ ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని చేప మార్కెట్, శంకర్ కాలని, మధురా నగర్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను, తిరుమల బైపాస్ రోడ్డులో గల ప్రకాశం పార్కును హెల్త్, ఇంజినీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. పారిశుద్ధ్య నిర్వహణ, పార్కుల నిర్వహణ సరిగా లేకపోవడంతో కమిషనర్ అసహనం వ్యక్తం చేశారు. మరోసారి నిర్వహణ లోపం తన దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటానని అధికారులు, సిబ్బందిని హెచ్చరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు ఆహ్లాదం కొరకు పార్కుకు వస్తారని, నగరంలోని పార్కులు శుభ్రంగా ఉండాలని అన్నారు. చెత్తా చెదారం లేకుండా శుభ్రంగా ఉంచాలని అన్నారు. మరుగుదొడ్ల నిర్వహణ బాగుండాలని అన్నారు. పార్కుల్లో తగినంత సిబ్బంది లేకపోవడం వల్లే నిర్వహణ సరిగా లేదని పలువురు వాకర్లు పిర్యాదు చేయడంతో, రిజిస్టర్ పరిశీలించి విధులకు సక్రమంగా హాజరు కాని వారికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంతకముందు మధురా నగర్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. పారిశుద్ధ్య పనులు బాగా చేపట్టాలని, అంటురోగాలు ప్రబలకుండా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ వెంకట్రామి రెడ్డి, డి.ఈలు విజయకుమార్ రెడ్డి, శ్రావణి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్ రెడ్డి, డిసిపి. శ్రీనివాసులు, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

# టీటీడీ ఉద్యోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** టీటీడీ ఉద్యోగులకు స్విమ్స్ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలని తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వి కుమార్, డాక్టర్స్ రామ్, వివేక్ మురళితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీర్ల కిరణ్ మాట్లాడుతూ టీటీడీ ఉద్యోగులకు స్విమ్స్ హాస్పిటల్ పై భయాందోళనలు, అభద్రత భావం ఉందని, ఈ పద్ధతి ధోరణి మార్చుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఉద్యోగుల, పెన్షనర్ల, తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కొన్ని ముఖ్యమైన డిమాండ్‌లను స్విమ్స్ డైరెక్టర్ ముందు ఉంచారు. స్విమ్స్ లో క్యాష్ లెస్ మెడికల్ వైద్యాన్ని మినహాయించి గతంలో ఉన్న విధంగా ఉద్యోగులకు, పెన్షనర్లకు ఉచిత సేవలు అందించాలని, ఉద్యోగులు పెన్షనర్ల కోసం సీనియర్ డాక్టర్ పర్యవేక్షణ లో ప్రత్యేకమైన ఓపి విభాగాన్ని ఏర్పాటు చేయాలని ఇలా పలు డిమాండ్లను సిమ్స్ అధికారులు ముందు ఉంచారు. వెంటనే వీటిని అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో టీటీడీ వెల్ఫేర్ ఆఫీసర్ ఆనందరాజు, ఎస్ ఎం ఓ డాక్టర్ నర్మదా, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరిత రెడ్డి, ఉపాధ్యక్షులు సునీల్ కుమార్ యాదవ్, సభ్యులు హర్ష, సంఘ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# అవధానంతో మేథో సంపత్తి మరింత అభివృద్ధి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అవధాన ప్రక్రియలోని విభిన్న రకాలు అష్టావధానం, నేత్రావధానం, ఘంటావదానం, చిత్రావధానం ద్వారా విద్యార్థుల్లో ఉన్న మేథో సంపత్తి మరింత అభివృద్ధి చెందుతుందని సిమ్స్ వైద్య నిపుణులు డాక్టర్ అల్లాడి మోహన్ తెలిపారు. జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, రిషి హుడ్ విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడవ అవధాన సంగమ బుధవారం చెలికాని అన్నారావు సభ భవనంలో ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్విమ్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ మెడిసిన్ విభాగాధ్యక్షులు, పలమనరీ డిపార్ట్మెంట్ అండ్ క్రిటికల్ కేర్ ముఖ్యలు ప్రొ.అల్లాడి మోహన్ విచ్చేసి మాట్లాడారు. అవధాన ప్రక్రియలో ఉన్న విభిన్న రకాలు అష్టావధానం, నేత్రావధానం, ఘంటావదానం, చిత్రావధానం ద్వారా విద్యార్థుల్లో ఉన్న మేథో సంపత్తి మరింత అభివృద్ధి చెందుతుందని వివరించారు. అదేవిధంగా శారీరకంగా, మానసికంగా, ఆలోచనపరంగా కూడా విద్యార్థులు ప్రగతి పథంలో ముందుకు వెళ్తారని సూచించారు. ఇటువంటి చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్ ప్రొ.జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తిని అభినందించారు. రిషివుడ్ విశ్వవిద్యాలయం, మానవ విజ్ఞాన కేంద్రం డైరెక్టర్ ప్రొ. సంపదానంద మిశ్ర మాట్లాడుతూ అవధాన సంఘమ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ప్రత్యేకించి అవధానం పైన అభివృద్ధిని, ఆసక్తిని కల్పిస్తూ తద్వారా వారిలో ఉన్న మేధాశక్తిని ముందుకు వెళ్తారని తెలియజేశారు. ఎంతో ప్రసిద్ధిగాంచిన విద్వాంసులు ఈ అవధాన సంఘములో విభిన్న



అవధాన ప్రక్రియలపై శిక్షణ ఇవ్వడం సంతోష కరమన్నారు. విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొ. జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో ఈ అవధాన సంఘమ కార్యక్రమాన్ని మూడుసార్లు నిర్వహించడం ఆనందదాయకమన్నారు. ప్రాచీన విద్య అయిన ఈ అవధాన ప్రక్రియను ఆధునిక కాలంలో విద్యార్థులు బాగా తెలుసుకుని తద్వారా వారి జ్ఞాన శక్తిని, మేధోశక్తిని, పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం అకాడమిక్ డీన్ ప్రొఫెసర్ రజనీకాంత్ శుక్ల, డీన్ ఆఫ్ స్టూడెంట్స్ వెల్ఫేర్ ప్రొఫెసర్ ఎస్ దక్షిణామూర్తి శర్మ, కోఆర్డినేటర్ ప్రొఫెసర్ సచ్చిదానందమూర్తి, డాక్టర్ నీలాబ్ శర్మ, అడిషనల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ వైష్ణవి, విభిన్న విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తొండమాన్ పురం ప్రసన్న వేంకటేశ్వరస్వామికి అభిషేకాలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మండలంలోని తిరుమల తిరుపతి దేవస్థానం అనుసంధానమై తొండమానపురంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొలి ఏకాదశి పురస్కరించుకుని స్వామి వారికి విశేష అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారిని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేయడంతో భక్తులు తెల్లవారుజాము నుంచే స్వామి స్వామి అమ్మవార్ల ను దర్శించుకుంటూ మొక్కులు తీర్చుకుంటున్నారు. తొండమాపురం ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ ఆలయ అర్చకులు జయస్వామి మాట్లాడుతూ..తొలి ఏకాదశి నాడు కలియుగ దైవమై అయినటువంటి వెంకటేశ్వర స్వామిని దర్శించుకుంటే సకల పాపాలు వైతొలగి ,సకల శుభాలు చేకూరుతాయని, కాబట్టి ప్రతి ఒక్క భక్తుడు ఏకాదశి నాడు కలియుగ దైవం అయినటువంటి వెంకటస్వామిని దర్శించుకుంటే మంచి జరుగుతుంది తెలియజేశారు, ఈ క్షేత్రం నందు స్వామి వారు శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామిగా అభయహస్తంతో భక్తులకు దర్శనమిస్తూ ఉంటారని, తొలి ఏకాదశి నాడు స్వామి వారి అభయ హస్తాన్ని దర్శించుకుంటే వారి ఇంటిలపాది సుభిక్షంగా ఉంటారని తెలియజేశారు.



# శ్రీవారిని దర్శించుకున్న ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర

**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరుని ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ ఎక్సైజ్ పాలసీ పై విస్తృత స్థాయిలో అధ్యయనం చేస్తున్నామని తెలిపారు. అస్తవ్యస్తమైన ఎక్సైజ్ పాలసీని గాడిన పెడుతునట్లు స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో అనేక శాఖల్లో జరిగిన అవకతవకలపై శ్వేత పాత్రలు విడుదల చేశామన్నారు. మరోమూడు శాఖలపై శ్వేతపాత్రలు త్వరలోనే విడుదల చేస్తామని తెలియజేశారు. అన్ని శాఖల్లో ప్రక్షల చేయాల్సి ఉందన్నా ఆయన ధనార్జన ధ్యేయంగా గత ప్రభుత్వం అన్ని శాఖలను అస్తవ్యస్తం చేసిందని తెలిపారు. రాష్ట్రం, రాష్ట్ర ప్రజల కోసం స్వచ్ఛమైన పాలన అందించడమే చంద్రబాబు ప్రథమ ధ్యేయమన్నారు.



# వంద పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేస్తాం

**- ఆసుపత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి**

**- పోస్టుమార్టం గదిని కూడా ఏర్పాటులో దిశగా అడుగులు వేస్తాం - ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి**

**వి.కోట, మేజర్‌న్యూస్:** వి.కోట మండల పర్యటన భాగంగా విచ్చేసిన పలమనేరు ఎమ్మెల్యే యన్ అమర్నాథ్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ముందుగా డాక్టర్ మురళీకృష్ణ దుస్సాలువ పూలమాలతో సత్కరించారు. తర్వాత ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఆస్పత్రి స్థితిగతులను అడిగి తెలుసుకొని పర్యవేక్షించారు. వి.కోట మండలలో ప్రమాదం జరిగి మరణిస్తే మరణించిన వ్యక్తులను పోస్టార్టం చేయడానికి పలమనేరు లేక కుప్పం వెళ్లాలని, ప్రజలు చాలా ఇబ్బందులకి గురికావాల్సి వస్తుందని వి.కోట ప్రభుత్వ ఆసుపత్రి నందు పోస్టార్టం గది ఏర్పాటు చేయాలని అదేవిధంగా వి.కోట మండల ప్రజలు కల కలగానే నిలిచిపోయిందని, 100 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేయాలని ఎమ్మెల్యేని కోరారు. ఆస్పత్రి నందు డాక్టర్లు, స్టాప్ కొరత ఏమైనా ఉందా అని డాక్టర్లని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి నందు నీటి సమస్య శాశ్వతంగా పరిష్కరించాలని ఆసుపత్రికి వచ్చిన రోగులు నీటి సౌకర్యం లేకుండా ఇబ్బందులకి గురవుతున్నారని డాక్టర్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వి.కోట ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి పదంలో ముందుకి తీసుకువెళ్తాని, ప్రజలు అనారోగ్యం నిమిత్తం ఆస్పత్రికి వచ్చిన ప్రతి ఒక్కరికీ అన్ని సౌకర్యాలు ఉండే విధంగా అన్ని ఏర్పాట్లు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు ఏ.యం. రంగనాథ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర నాయుడు, పది పంచాయతీల క్లస్టర్ ఇంచార్జ్ రాంబాబు నాయుడు, శబరీష్, మాజీ జెడ్పిటిసి విశ్వనాథ్, ఆసుపత్రి సిబ్బంది,పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి

## మండల కేంద్రాల్లో బియ్యం, కందిపప్పు

# విక్రయ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు

**- ఈ నెల 18 నుండి కౌంటర్ల ను ప్రారంభించేలా చర్యలు చేపట్టిండి**

**- జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు**



అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** బహిరంగ మార్కెట్ సందు ధరల పెరుగుదలను నియంత్రించుటకు చర్యలు చేపట్టడంలో భాగంగా ఈ నెల 18 నుండి ప్రతి మండల కేంద్రంలో బియ్యం, కంది పప్పు విక్రయ కేంద్రాల ఏర్పాటు కు చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు ఆదేశించారు. బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఆర్‌డిఓలు, డిఎస్ఓ, డిఎం సివిల్ సప్లైస్, మండలాల తహసీల్దార్లు,సి ఎస్‌డిటిలతో బహిరంగ మార్కెట్ లో నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణ సంబంధించి తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బహిరంగ మార్కెట్ లో నిత్యవసర వస్తువుల ధరల నియంత్రణలో భాగంగా బియ్యము,కంది పప్పు, నూనెలను రైతు బజారు నందు, రైతు బజారుల నందు ప్రత్యేక విక్రయ కేంద్రాలను తెరచి నాణ్యమైన పైన్ వెరైటీ బియ్యంను బియ్యం కేజి రూ ల వంతున, పచ్చి బియ్యము కేజి రూ.48 లకు,నాణ్యమైన కంది పప్పు కిలో రూ.160 పామోలిన్ నూనె లీటరు రూ.90 లకు విక్రయించటం జరుగుచున్నదని తెలిపారు. కమిషనర్, పౌరసరపరాల, విజయవాడ వారు ప్రతి మండల కేంద్రం నందు బియ్యము మరియు కంది పప్పు విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయవలసినదిగా సంయుక్త కలెక్టర్లను ఆదేశించారనన్నారు. ప్రతి మండలంలో నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించేందుకు ప్రతి మండల పరిధిలోని రైస్, ధాన్యాల హెూల్సేల్ డీలర్లతో రిటైల్ షాప్స్, మార్కెట్ రిలయన్స్, ఇతర పెద్ద సూపర్ మార్కెట్లతో వారితో మాట్లాడి ప్రతి సూపర్ మార్కెట్ నందు నాణ్యమైన ఫైన్ వెరైటీ బియ్యంను స్టీమ్ బియ్యం కేజీ రూ. 49ల వంతున పచ్చి బియ్యం బియ్యం కేజీ రూ.48 లకు, నాణ్యమైన కందిపప్పు కేజీ రూ.160లకు ప్రత్యేక విక్రయ కేంద్రాలను తెరిచి విక్రయించాలని మరియు హెూల్సేల్ పాయింట్ ల వద్ద ప్రత్యేక విక్రయ కేంద్రాలను తెరిచి సరసమైన ధరలకు ఈనెల 18 నుండి కౌంటర్లను ప్రారంభించా లనన్నారు. ఇందుకు రెవిన్యూ డివిజనల్ అధి కారులు,జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి,డిఎం పౌర సరఫరాల సంస్థ, తహశీల్దార్లు, ఉప తహశీల్దార్లు సమన్వయం చేసుకొని నాణ్యమైన బియ్యము, కందిపప్పును అందరికీ అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# కేంద్ర కిసాన్ మోర్చా ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**- ఎంపీ గురుమూర్తికి రైతు సంఘం వినతి**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం 2020-21 రైతు ఉద్యమం సందర్భంగా సంయుక్తా కిసాన్ మోర్చా నాయకత్వానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ రామానాయుడు డిమాండ్ చేశారు. బుధవారం దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా తిరుపతి ఎంపీ గురుమూర్తికి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రైతు ఉద్యమం హామీలను అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ రామానాయుడు మాట్లాడుతూ ఆనాడు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా నాన్చుడు ధోరణి ప్రభుత్వాలకు మంచిది కాదన్నారు. ఈరోజు ఎంపీకి ఇచ్చిన వినతి పత్రంలో అనేక రకాల వ్యవసాయ కూలీలకు డిమాండ్‌లు పొందుపరిచామని, ఆ డిమాండ్లన్నింటినీ పరిష్కరించే దిశగా ఎంపీలు పార్లమెంట్లో మంత్రుల వద్ద చర్చించాలని ఎంపీని కోరారు. ప్రధానంగా అన్ని పంటలకు సీ2 ప్లస్ 50% ప్రకారం మద్దతు ధరల చట్టం చేసి అమల కోసం హామీలు ఇవ్వాలన్నారు. రైతులు వ్యవసాయ కార్మికులకు ఒకసారి రుణముక్తి కలిగించాలని, వ్యవసాయ ఆత్మహత్యలు లేకుండా అత్యంత ప్రమాదకరంగా మారనున్న స్మార్ట్ మీటర్లు రద్దుచేసి విద్యుత్తు ప్రైవేటీకరణ చట్టాన్ని రద్దు చేయాలన్నారు. తద్వారా సమగ్ర బీమా పథకం అన్ని పంటలకు పసుపు పోషణ సంబంధిత ప్రభుత్వ రంగం పరిధిలోనే వర్తింప చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వాలు రైతులు వ్యవసాయ కార్మికులకు అందరికీ పింఛన్లు ప్రతినెల పదివేలకు పెంచి ఇవ్వాలని కోరారు. వీటిపై సానుకూలంగా స్పందించిన ఎంపీ గురుమూర్తి నేడు రైతాంగం పడుతున్న బాధలు ఇబ్బందులు చూస్తే నిజంగా బాధాకరమన్నారు. కరువచ్చిన వరదలు ఎక్కువ వచ్చిన రైతు తీవ్రంగా నష్టపోతున్నాడని, ఆ రైతు సంక్షేమం కోసం వ్యవసాయ కూలీల సంక్షేమం కోసం రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో మాకు వినతిపత్రం అందించారని, ఈ పత్రంలో ఉన్న డిమాండ్స్ అన్నిటి పైన జరగనున్న పార్లమెంటులో కేంద్ర మంత్రుల వద్ద చర్చించి రైతాంగానికి తగు న్యాయం చేకూర్చడానికి నా వంతు కర్తవ్యం గా పోరాడుతానని నాయకులకు హామీ ఇచ్చారు. ఎంపీకి వినతి ఇచ్చిన వారిలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కో కన్వీనర్ బెల్లంకొండ శ్రీనివాస్, సిపిఐ పి మురళి, చిన్నం పెంచలయ్య, కె రాధాకృష్ణ, రైతులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే బొజ్జలకు శ్రీవారి ప్రసాదాలు



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి శ్రీ వేంకటేశ్వరస్వామి ప్రసాదంను తూకివాకం పంచాయతీ ఉపసర్పంచ్ శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ నాగ సుబ్రహ్మణ్యం రెడ్డి అందజేశారు. బుధవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ మాట్లాడుతూ 2024 అసెంబ్లీ ఎన్నికలలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావాలని, శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అఖండ మెజారిటీతో గెలవాలని తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వారిని మొక్కుకోవడం జరిగిందన్నారు. శ్రీవారి దయతో టిడిపి, జనసేన, బిజెపి కూటమి 164 సీట్లతో రాష్ట్రంలో రికార్డు స్థాయిలో పార్టీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతేకాక బజ్జల సుధీర్ రెడ్డి అన్న 43,403 ఓట్లతో అత్యధిక మెజారిటీతో గెలుపొందడం నిజంగా ఆనందంగా ఉందన్నారు. అదేవిధంగా సుధీర్ రెడ్డి అన్న నాయకత్వంలో నియోజకవర్గం, మండల, పంచాయతీ నాయకులతో సమన్వయం చేసుకొని టిడిపి అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఉప సర్పంచ్ తెలియజేశారు. ఈ మేరకు వినాయకపురం ప్రధాన సమస్య అయిన మెయిన్ రోడ్డు వేయించాలని ఎమ్మెల్యేని కోరగా ఆయన సానుకూలంగా స్పందించడం జరిగిందని తెలియజేశారు. అనంతరం మాజీ ఎంపీటీసీ నాగ సుబ్రహ్మణ్యం రెడ్డి మాట్లాడుతూ రాజకీయంలో ఎంతో అనుభవం ఉన్న మాజీ మంత్రి దివంగత గోపాలకృష్ణారెడ్డి కుటుంబం నుంచి వచ్చిన సుధీర్ రెడ్డి నాయకత్వంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎంతో సస్యశ్యామలంగా ఉంటుంది అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు. చిన్నప్పటి నుంచి తండ్రి అడుగుజాడల్లో నడిచిన ఆయన నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకట్ రెడ్డి,లోకేష్, జయ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# శివయ్య సేవలో కేంద్ర సహాయ మంత్రి ఎస్‌పి సింగ్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు కేంద్ర సహాయక మంత్రి ఎస్పీ సింగ్ భగేల్ ఫిషరీస్, పశుసంవర్ధక పాడిపరిశ్రమ మంత్రిత్వ శాఖ వారు విచ్చేశారు. వారిని ఆలయ అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక రాహు-కేతు పూజ అనంతరం శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిలి ప్రత్యేక దర్శనం చేయించారు. శ్రీ మృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద సింగ్ భగేల్ వారిని దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ శేషవస్త్రంతో సత్కరించి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి తీర్థప్రసాదాలను అందజేశారు. దేవస్థానం వేద పండితులు వేదమంత్రాలతో ప్రత్యేకంగా ఆశీర్వదించారు.



# కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి స్వాగతం పలికిన ఎమ్మెల్యేలు, నాయకులు

**రేణిగుంట, మేజర్ న్యూస్:** రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న కేంద్ర రోడ్డు రవాణా, హైవేస్ కేబినెట్ మంత్రి నితిన్ గడ్కరీ. వీరికి తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ఘన స్వాగతం పలికారు. అలాగే బిజెపి సీనియర్ నాయకులు భాను ప్రకాష్ రెడ్డి పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం కేంద్ర మంత్రి ఎయిర్పోర్ట్ విఐపీ లాంజ్ నందు ఏపీ జాతీయ రహదారులు, హైవే ప్రాజెక్టుల అభివృద్ధిపై అధికారులతో, ప్రజా ప్రతినిధులతో సమీక్షిం చారు. అనంతరం మదనపల్లెకు హెలికాప్టర్‌లో బయల్దేరి వెళ్ళారు.



## మంత్రి నారా లోకేష్‌ను కలిసిన టీడీపీ మహిళా నేత పనబాక భూలక్ష్మి



**నాయుడు పేట, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యం లో తెలుగుదేశం పార్టీ భారీ మెజారి టీతో గెలుపొంది అధికారం చేపట్టిన శుభ సందర్భంగా బుధవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను నెల్లూరు పార్లమెంటు జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె పలు సమస్యలను లోకేష్ కు తెలియజేస్తూ వినతిపత్రం అందజేశారు. వారి వెంట టిడిపి లీగల్ సెల్ న్యాయవాది పనబాక గంగరాజు,టిడిపి నాయకులు పనబాక గంగబాబు,పనబాక గంగాధరయ్య, రాయపు హరి తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రవీణ్ రాయల్ పుట్టినరోజు వేడుకలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** హొటల్ రాయల్ సారంగి అధినేత ప్రవీణ్ రాయల్ పుట్టినరోజు వేడుకలు బుధవారం ఆయన మిత్రులు శ్రేయోభిలాషులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ప్రవీణ్ మిత్రులు ఇమామ్, ఎం ఎస్ అర్, ఇమ్రాన్ హాజరై భారీ కేక్ కట్ పంచి పెట్టి సంబరాలు చేసుకున్నారు. అలాగే రుయా హాస్పిటల్ వద్ద సుమారు 2000 మంది పేదలకు అన్నదానం చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతు ప్రవీణ్ రాయల్ జన్మదిన వేడుకలు ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించడం ఆనవాయి అన్నారు. శ్రీవారి ఆశీస్సులతో ప్రవీణ్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ రాయల్ మిత్రులు శ్రేయోభిలాషులు అభిమానులు నవీన్, కార్తీక్, బబ్బులు, బిళ్ళ, ఆర్ఆర్ రాజేష్ పాల్గొన్నారు.

## వైద్య శిబిరానికి విశేష స్పందన



**గుడిపాల, మేజర్ న్యూస్:** ప్రముఖ వైద్య నిపుణులచే నిర్వహించిన ఉచిత వైద్య శిబి రానికి విశేష స్పందన లభించిందని డాక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. బుధవారం మండలంలోని కమతిమ్మాపల్లి ఉన్నత పాఠ శాల ఆవరణంలో క్రిష్ణ మందడి కన్నమ్మ వారి జ్ఞాపకార్థంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని సంజీవని ఐ కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత జయశ్రీ వెంకటేష్ ప్రారంభించారు. ఈ శిబిరంలో పాల్గొన్న సుమారు 200 మందికి ఉచిత వైద్యంతో పాటు మందులు పంపిణీ చేశామని డాక్ట ర్లు తెలిపారు. అలాగే వచ్చిన వారందరికి కూడా భోజన వసతి ఏర్పాటు కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు గీతా అనుష, నోబుల్ రావు, దుర్గాప్రసాద్ ,మహేష్ రెడ్డి లతోపాటు ఉపాధ్యాయుడు వెంకటేష్, లక్ష్మణమూర్తి, సౌందర రాజన్ తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు రోటరీ క్లబ్‌కు నూతన కార్యవర్గం



**గూడూరు, మేజర్‌న్యూస్:** రోటరీ క్లబ్ గూడూరుకు నూతన కమటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం సోసైటీ లోని అల్లూరి ఆదిశేషారెడ్డి రోటరీ భవనంలో (బొమ్మిరెడ్డి రోటరీ కన్వెన్షన్ సెంటర్ )ఇన్సులేషన్ ఆఫీసర్ పిడిజి శ్రీ బొమ్మిరెడ్డి సురేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా రొటేరియన్ బి.వి.శ్రీధర్ రెడ్డి, నూతన కార్యదర్శి గా రొటేరియన్ జి.గోపాల నాయుడు ఆఫీస్ టీమును నియమించారు. ఈ సందర్భంగా పిడిజి బొమ్మిరెడ్డి సురేంద్ర రోటరీ జోన్ 7కి 2025-28 సంవత్సరానికి నూతనంగా ఆర్ఆర్ఎఫ్సి గా ఎన్నికైన సందర్భంగా వారిని నూతన అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి రోటరీ క్లబ్ తరపున సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు తన అన్న జ్ఞాపకార్థం ఇద్దరు విద్యార్థులకు స్కాలర్షిప్ బహుకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిడిజీ లు డి భరత్ కుమార్ రెడ్డి, కె.మునిగిరిష్, వొమ్మిన సతీష్ బాబు, అసిస్టెంట్ గవర్నర్ వాసుగౌడ్, పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్స్ బి దశరథరామి రెడ్డి, బి శ్యామసుందరరావు, రోటేరియన్స్, ఇన్నర్ వీల్ సభ్యులు, పురప్రముఖులు హాజరైనారు.

## ప్రీతిచామనూరులో ఘనంగా ఎద్దుల పండగ



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండలంలో కర్లగట్ట పంచాయతీ ప్రీతిచామనూరులో గొప్ప ఎద్దుల (మైలర్) పండుగ ను బుధవారం నిర్వహించారు. ఈ ఎద్దుల పోటీల్లో పాల్గొనటా నికి భారీ సంఖ్యలో చుట్టుపక్కల రాష్ట్రాల నుండి పోటీపడి పాల్గొన్నారు. పోటీలను చుడ డానికి అధిక సంఖ్యలో ప్రజలు విచ్చేశారు. ఈ పండగ లో పాల్గొని గెలుపొందిన మొదటి రెండవ, మూడవ ఎద్దులకి భారీ మొత్తంలో నగ దును బహుమతిగా ఇవ్వడం జరిగినది. పోటీ ల్లో పాల్గొన్న గెలుపొందిన 101 ఎద్దులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టుబద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ , విశ్వనాథ నాయుడు, జనార్దన్ రెడ్డి, ఉదయ్ కుమార్, చంద్రశేఖర్, ఆర్ఎస్ మనీ, రుద్రప్ప, నాగరాజు,రమేష్,శ్రీనివాసులు మురళి ,నాగరాజు,పలువురు నాయకులు, కర్లగట్ట గ్రామపంచాయతీ తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

# పందుల దొంగల అరెస్టు

**- 82 పందులు, నగదు 1,71, 000 రూపాయలు స్వాధీనం**



**పెద్దపంజాణి, గంగవరం మేజర్‌న్యూస్ :** చిత్తూరు జిల్లాలో గత రెండు నెలలుగా జరిగిన పందుల వరుస దొంగతనములను పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. పందుల దొంగతనాలు చేయడంలో అనుభవం గడించిన అనంతపురం జిల్లా రాప్తాడు మండలంలోని ఐదుగురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి లగేజ్ వాహనం, ఒక మోటార్ సైకిల్ తోపాటు 82 పందులు, నగదు 1,71, 000 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు గంగవరం పోలీసులు తెలిపారు. అనంతపురం జిల్లా, రాప్తాడుకు చెందిన ఎరుకల చంద్రశేఖర్, దేరంగుల విజయ్, ఎరుకుల వాసు, బెస్త రాకేష్, శెట్టి సురేంద్ర అనేఎరుకుల సురేంద్రలు పందుల దొంగతనాలు చేయడంలో అనుభవం వుండడంతో గంగవరం, పెద్దపంజాణి మండలాలలో గత రెండు నెలలుగా సుమారు 112 పందులను దొంగతనం చేసి వాటిని లగేజ్ వాహనం లో మదనపల్లి శివార్లలో పందులు వ్యాపారం చేసేవారికి ఒక కేజి రూ 190 కి అమ్మినట్లు తెలిపారు. గంగవరం ఇన్స్పెక్టర్ చిన్న గోవింద పందుల దొంగల్ని పట్టుకునేందుకు ఒక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేశారు. మదనపల్లి పట్టణం నిమ్మనపల్లి క్రాస్ వద్ద ఐదుగురు నిందితులు పందులు దొంగతనానికి ఉపయోగించిన లగేజ్ వాహనం మరియు ఒక మోటార్ సైకిల్ ను స్వాదీనం చేసుకొని నిందితులను అరెస్ట్ చేసారు. గత రెండు నెలల లో గంగవరం, పెద్దపంజాణి మండలాలలో సుమారు 112 పందులను దొంగతనం చేసి వాటిని లగేజ్ వాహనంలో, మదనపల్లి శివార్లలో పందులు వ్యాపారం చేసేవారికి ఒక కేజిని రూ.190కి అమ్మినట్లు ముద్దాయిలు వాంగ్మూలం ఇచ్చినట్లు పోలీసులు పేర్కొన్నారు. ముద్దాయిల వద్ద నుండి 82 పందులు, పందులు అమ్మిన నగదు రూ 1,71,000 రికవరీ చేసినట్లు పోలీసులు తెలిపారు. మొత్తం రికవరీ కాబడిన 112 పందుల విలువ సుమారు రూ.9,29,000 ఉంటుందని కూడా పోలీసులు తెలిపారు. చోరీ కేసులలో ముద్దాయిలను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన ఐడిపార్టీ సిబ్బంది శ్రీనివాసులు, అశోక్, అల్లావుద్దిన్, శశిధర్, శేషాచలం లను అభినందించారు. వీరికి రివార్డ్ లకు కూడా సిఫారసు చేసినట్లు గంగవరం సీఐ తెలిపారు.

# అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల మేరకు నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు పలమనేరు అమరనాథ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఎన్నికల ఫలితాల అనంతరం మొదటిసారి మండలంటోని మాదనపల్లి గ్రామ పంచాయతీ కత్తార్లపల్లె నుంచి



కర్ణాటక రాష్ట్ర బార్డర్ వరకు 1.52 కోట్ల రూపాయలతో 2.15 కిలో మీటర్లు నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే బుధవారం భూమి పూజ చేశారు. అప్పినపల్లి గ్రామ పంచాయతీ కేంద్రంలో ఎన్టీఆర్ సుజల స్రవంతిలో భాగంగా ఆర్వో ప్లాంటును కూడా ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎన్నో ఏళ్ల నుంచి కత్తార్లపల్లె గ్రామస్తులు ఎదుర్కొంటున్న రోడ్డు సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన నెల రోజులలోనే అభివృద్ధి పనులపై అమర్నాథ్ రెడ్డి దృష్టి సారించడం విశేషం. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను అంచలంచెలుగా పూర్తి చేసుకుందామని ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో పెద్దపంజాణి మండలం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు డీఈవో అభినందనలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** టిటిడి విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థులను డిఈవో అభినందించారు. ఈనెల 14న ఎస్వీ వైద్య కళాశాల ఆడిటోరియంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా తైక్వాండో ఛాంపియన్ షిప్- 2024 3వ కప్ జిల్లా స్థాయి పోటీలు జరిగాయి. ఈ పోటీలలో శ్రీకోదండరామ, శ్రీగోవిందరాజస్వామి, శ్రీవెంకటేశ్వరస్వామి ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు రజత, కాంస్య పతకాలు, ప్రశంసా పత్రాలు సాధించారు. బుధవారం డిఇవో కార్యాలయంలో టీటీడీ విద్యాశాఖ అధికారి డాక్టర్ వై. నాగరాజ నాయుడు జిల్లా తైక్వాండో ఛాంపియన్ షిప్ లోప్రతిభ కనబరిచిన విద్యార్థులను, టీటీడీ విద్యాసంస్థల తైక్వాండో శిక్షకుడు కె.గోపి నాయుడును ప్రోత్సాహక సర్టిఫికెట్లు అందజేసి అభినందించి భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆశీర్వదించారు.



# జనసేన క్రియాశీలక సభ్యత్వ మహా యజ్ఞాన్ని జయప్రదం చేయండి

**- ఎం మహేష్ స్వేరో, చిత్తూరు జిల్లా జనసేన నాయకులు**



**ఐరాల, మేజర్ న్యూస్:** ఈనెల 18 వతేది గురువారం నుంచి 28వ తేది ఆదివారం వరకు అంటే 10 రోజులు పాటు జరిగే జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం మహాయజ్ఞం కార్యక్రమాన్ని పలువురు హాజరై విజయ వంతం చేయాలని చిత్తూరు జిల్లా జన సేనా నాయ కులు ఎం.మహేష్ సర్వో కోరారు. గత పది సంవత్సరాలుగా ఎలాంటి లాభాపేక్ష లేకుండా, ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని,ఎన్నో లక్షల మంది ప్రజలకు అండగా నిలుస్తూ,నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న పార్టీ జనసేన పార్టీ.. చిత్తూరు జిల్లా జనసేన నాయకులు ఎం మహేష్ స్వేరో మాట్లాడుతూ దేశంలో ఎన్నడూ లేని విధంగా కనీవిని ఎరుగని రీతిలో పోటీ చేసిన అన్ని స్థానాల్లో గెలుపొంది 100శాతం స్ట్రైక్ రేటుతోభారతదేశ రాజకీయ చరిత్రలో అరుదైన ఘట్టం సృష్టించిన జనసేన పార్టీ. జనసేన పార్టీ అధినేత,ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జనసేన పార్టీ ఎన్నో సేవలను అందిస్తూ,ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న విషయం అందరికి తెలిసిందే. ప్రస్తుతం జనసేన పార్టీ నాలుగవ క్రియాశీలక సభ్యత్వ మహా యజ్ఞాన్ని జూలై 18వ తేదీ నుండి జూలై 28వ వరకు నిర్వహిస్తోంది. ఈ సభ్యత్వ మహా యజ్ఞ కార్యక్రమంలో ప్రతి ఒక్క జనసైనికులు,ఔత్సాహిక జనసైనికులు, యువతీ యువకులు, శ్రేయోభిలాషులు, జనసేన పార్టీ, పవన్ కళ్యాణ్ అభిమానులు , శ్రేయోభిలాషులు, సమాజ కాంక్ష ఉన్న ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు చేసుకోవాలని కోరుతున్నాము. ఈ సభ్యత్వ నమోదుకు ఆధార్ కార్డు,నామిని పేరు, నామిని యొక్క ఆధార్ కార్డు, నామిని మొబైల్ నెంబరు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో పాటు 500 రూపాయల రుసుము చెల్లించవలెను. సభ్యత్వం పొందిన వారికి 5 లక్షల భీమా, 50 వేల రూపాయల ప్రమాద భీమా జనసేన పార్టీ తరపున అందించబడును. మునుపెన్నడు ఎరుగని రీతిలో గత పది సంవత్సరాలుగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తన నిస్వార్ధమైన రాజకీయ ప్రయాణాన్ని కొనసాగించారు, ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగా, వివిధ శాఖల మంత్రిగా మరింత రెట్టింపు స్థాయిలో ప్రజలకు మంచి చేయడానికి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి క్షణం తీరిక లేకుండా కృషి చేస్తున్న జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి జనసేన పార్టీకి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరుతున్నాము. ఈ జనసేన పార్టీ క్రియాశాలక సభ్యత్వ మహా యజ్ఞాన్ని జయప్రదం చేయాలని ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేశారు.

# మా హాస్టల్ గోడు వినండి సారు...

**– సమస్యలు మీద ఎంపీకి బిసి హాస్టల్ విద్యార్థుల వినతి**



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** రేణిగుంట బీసీ హాస్టల్ సమస్యలను పరిష్కరించే వారి కలువైపోయారని, అనేక సమస్యలతో సతమతమవుతున్న తమను పట్టించుకునే వారు లేరని బీసీ హాస్టల్ విద్యార్థులు మా గూడు వినండి సారు అంటూ ఎంపీని వేడుకున్నారు. ఈ మేరకు బుధవారం తిరుపతి ఎంపీ కార్యాలయంలో గురుమూర్తిని కలసి బీసీ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని విద్యార్థులు వినతి అందజేశారు. ప్రభుత్వాలు మారిన అధికారులు మారిన తమ సమస్యలు మాత్రం తీర్చే వారు కరువయ్యారని ఆవేదన చెందారు. రేణిగుంట బిసి హాస్టల్ నందు అనేక సమస్యలు ఉన్నాయని, హాస్టల్ కి వెళ్లే మార్గం గుంతల మయమైందని, వీధి దీపాలు వెలగటం లేదని, ముండ్ల పొదల మయమైందని, మరుగుదొడ్లు కూడా మరమత్తు చేయాల్సిన అవసరముందని కోరారు. కొన్ని పనులు పంచాయితీ పరిధిలో పనులు ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని తెలిపారు. వీటన్నిటికంటే ప్రధానమైన స్వచ్ఛ త్రాగునీటి సదుపాయం లేదని, ఇంతక ముందు ఉన్న ఆర్ఓ ప్లాంట్ ఉపయోగంలో లేదన్నారు. కలుషిత నీరు త్రాగి అతిసార వ్యాధి బారిన పడుతున్న విషయాన్ని గుర్తించి తమకు సహకరించాలని కోరారు. చిన్నారుల సమస్యలు విని చలించిన ఎంపీ తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి కొత్త ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేసి రక్షిత త్రాగు నీరు ఏర్పాటు చేస్తామని వారికి హామీ ఇచ్చారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, వైద్య శాఖ అధికారులు, పంచాయతీ అధికారులు తమ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం విద్యార్థులతో ఎంపీ ముచ్చటించి బాగా చదువుకొని అభివృద్ధిలోకి రావాలని కోరారు.

## కేంద్ర మంత్రిని కలిసిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్ :** భారత దేశ రోడ్డు రవాణా శాఖ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దల నరేంద్ర రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తిరుపతి పర్యటన నేపథ్యంలో రేణిగుంట విమానాశ్రయంలో కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం నాయుడుపేట పూతలపట్టు 71 వ జాతీయ రహదారి 6 లైన్ల విస్తరణలో మండలంలోని చిల్లకూరు చావాలి నుండి ఎటువంటి సర్వీస్ రోడ్డు లేదని దీనివల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడాల్సిన పరిస్థితి వస్తుందని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ సర్వీస్ రోడ్డు లేనందున రహదారి అనుకోని గుర్రపుతోపు నుండి పాలచ్చురూ వరకు దాదాపు పది గ్రామాల ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో బారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ముని సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం అందరి బాధ్యత


మొక్కలను నాటుతున్న గ్రామస్తులు

**గుడిపాల, మేజర్‌న్యూస్:** మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడడం అందరి బాధ్యత అని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం సన్నిధి ఆలయ కమిటీ కార్యదర్శి తారక రామ్ అన్నారు. బుధవారం మండలంలోని ఏ ఎల్ పురం గ్రామ సమీపంలో ఉన్న పాల్యం కొండ లో వెలసిన ఆంజనేయస్వామి దేవస్థానం సభ్యుల ఆధ్వర్యంలో 500 మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కల పెంపకం వలన కాలుష్యాన్ని అరికట్ట వచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గుర్రప్ప నాయుడు, ఉపాధ్యక్షుడు మోహన్, కమిటీ సభ్యులు హేమాద్రి, గంగాధరం, బాలాజీ, కనకరాజు, యుగంధర్, శేఖర్, నందిని, సిద్దయ్య నాయుడు, రమేష్, నాగేష్ , రాజు, ఢిల్లీ బాబు, మండల టిడిపి ఉపాధ్యక్షులు హరిబాబు, పాల్గొన్నారు.

## నేడు "డయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమం




**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ ఆధ్వర్యంలో "డయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమం జరుగుతుందని నగర కమిషనర్ డా. జె అరుణ తెలిపారు. "డయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమంలో నియోజక వర్గంలోని ప్రజలు ఉదయం 10 నుంచి 11 గంటల మధ్య ఫోన్ నెంబర్ 9849907885 కు ఫోన్ చేసి తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే వారి దృష్టికి తీసుకురావచ్చని చెప్పారు. కార్యక్రమానికి చిత్తూరు నగరపాలకతో పాటు చిత్తూరు రూరల్, అర్బన్, గుడిపాల మండలాల అధికారులు హాజరు కావాలన్నారు. గతవారం నిర్వహించిన "డయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమంలో అందిన ఫిర్యాదుల స్థితికి సంబంధించి నివేదిక సమర్పించాలన్నారు.

## కురగుండ్లను సన్మానించిన కేవి



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** వెంకటగిరి నియోజకవర్గ శాసన సభ్యులు కురగుండ్ల రామకృష్ణ ను సూళ్లూరుపేట నియోజకవర్గ రైతు విభాగం ఉపాధ్యక్షులు కెవి నాయుడు సన్మానించారు. భుదవారం ఎమ్మెల్యే కురగుండ్ల రామకృష్ణ జన్మదినం కావడంతో వెంకటగిరి లోని వారి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించి హృదయ పూర్వక మైన జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో పెళ్లకూరు రవి, సుధీర్, పండు, తిలక్ బాబు పాల్గొన్నారు.

## భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఉత్సవాలు నిర్వహించాలి

**– దేవస్థానం ఈవో ఎన్ వి ఎస్ మూర్తి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం శ్రీ ద్రౌపతి సమేత శ్రీ ధర్మరాజు స్వామి వార్షిక తిరునాళ్ళు సందర్భంగా ముఖ్యంగా జరగ బోవు అర్జున్ తపస్సు. అగ్నిగుండ మహోత్సవం విజయవంతం చేయాలని ఈ రెండు ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలక్కుండా చూడాలని ఆలయ అధికారులకు, పోలీస్ శాఖ మున్సిపాలిటీ, ఏరియా హాస్పిటల్ అగ్నిమాపక సిబ్బంది వారితో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వణాధికారి ఎన్వి ఎస్ఎన్ మూర్తి పరిపాల భవనంలో వివిధ శాఖ అధికారులతో సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వణాధికారి ఎన్‌విఎస్ఎన్ మూర్తి డిఎస్పి ఉమామ హేశ్వర్ రెడ్డి, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూకరత్నం, దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్, దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ ఏ. ఈవో కృష్ణారెడ్డి, సతీష్ మల్లి దేవస్థానం సూపరింటెండెంట్ అండ్ సిఎస్ఓ నాగభూషణం యాదవ్, ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## దోమల వ్యాప్తిని నివారించాలి : జిల్లా మలేరియా అధికారి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్ :** దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి రామచంద్రారెడ్డి చెప్పారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు ఆయన పెద్దపంజాణి మండలం బసవరాజుకండ్రిగ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ రమేష్ బాబు ఆధ్వర్యంలో రాయలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది సహకారంతో గ్రామంలో ఇంటింటికి వెళ్లి జ్వరాలపై ఆరా తీశారు. ఇటీవల డెంగ్యూ జ్వరంతో తిరుపతి రుయాలో చికిత్స పొంది ఆరోగ్యం మెరుగుపడడంతో ఇంటికి వచ్చిన భావన అనే చిన్నారిని పరామర్శించారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని బాలిక కుటుంబీకులకు సూచించారు. గ్రామానికి చెందిన ప్రభాకర భార్య రాజమ్మ జ్వరంతో బాధపడుతున్న విషయం



తెలుసుకుని ఆమెకు మలేరియా, డెంగ్యూ పరీక్షలు నిర్వహించారు. రక్త పరీక్షల్లో సాధారణ జ్వరంగా నిర్ధారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికైనా జ్వరాలు వ్యాపిస్తే ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే మెరుగైన వైద్య చికిత్సలు అందుతున్నాయని, అలాకాకుండా ఆర్.ఎం.పి, పిఎంపిల వద్దకు వెళ్లి డబ్బులు వృధా చేసుకోవడంతో పాటు జ్వరాలు కూడా తగ్గ ముఖం కాకపోగా, డెంగ్యూ లక్షణాలు ఉన్నాయంటూ కొంతమంది ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అలాంటి వారి మాటలు నమ్మవద్దన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే వైద్య చికిత్సలు నిర్వహించుకోవాలని, అవసరమైతే టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా జ్వరాలకు ఉచిత నిర్ధారణ పరీక్షలు చేయించుకోవచ్చన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో నాణ్యమైన వైద్య చికిత్సలు పొందవచ్చని ప్రజలకు సూచించారు. ప్రస్తుత వర్షాకాల పరిస్థితుల్లో ఇళ్ల సమీపాన వర్షపు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, దోమలు వ్యాప్తి చెందకుండా చూసుకుంటూ వారానికి ఒకరోజు డ్రై డే తప్పక పాటించాలన్నారు. దోమలు రాకుండా దోమతెరలు వాడడం, కిటికీలకు మెష్ లు ఏర్పాటు చేసుకోవడం, వేపాకు పొగ వేయడం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్ బాబు, మలేరియా సబ్ యూనిట్ అధికారి గంగయ్య, ఎంపీహెచ్ఓ శ్రీనివాసులు, ఏఎన్ఎం సుజాత, ఆశా వర్కర్ లలిత పాల్గొన్నారు.

## ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఎంజీ రెడ్డి



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** మొహరం పండుగ సందర్భంగా రేణిగుంట గౌసియా ఆశ్రమంలో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న రేణిగుంట గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్ ఎంజిరెడ్డి. బుధవారం పట్టణంలోని బుగ్గ వీధిలో ఉన్న గౌసియా ఆశ్రమం సందర్శించినయన భక్తులకి రొట్టెలు పంపిణీ చేశారు. వీరితో పాటుగా మాజీ సర్పంచ్ జ్యోతి, నారాయణ, టిడిపి నాయకులు సాగర్ పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల తనిఖీ



**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాలను బుధవారం మండల తహశీల్దార్ నరసింహారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందజేస్తున్న భోజనాన్ని పరిశీలించారు. నాయుడుపేట లోని ఎస్సీ గురుకుల పాఠశాలలో దాదాపు 100 మందికి పైగా అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. అందులో భాగంగా తిరుపతి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వాకర్ గురుకుల పాఠశాలను తహశీల్దార్ పరిశీలించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన వసతులు ఉన్నావా లేవా అనే విషయంలో పరిశీలించారు. బలవర్ధకమైన ఆహారం పిల్లలకి ఇస్తున్నారా లేదా అనే విషయంలో కూడా పరిశీలించారు.

## నిర్మాణం పూర్తయినా.. ప్రారంభంకాని ఆలయం!



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** చౌడేపల్లిలో స్థానిక వేణుగోపాలస్వామి గుడికి గతంలో నుంచి ఎంతో వైభవమైన చరిత్ర కలదు ఎంతోమందికి సంతానం లేకపోయినా దీర్ఘ వ్యాధిగ్రస్తులైన వారు ఇక్కడికి వచ్చి స్వామివారికి పూజలు నిర్వహించి ఆశీర్వాదము పొందితే వారికి సకల శుభాలు జరుగుతాయని చౌడేపల్లి స్థానికంగా, చుట్టు పక్కల ప్రజలు ప్రగాఢంగా విశ్వసిస్తారు. అటువంటి వేణుగోపాల స్వామి గుడినీ ఈ మధ్యకాలంలో ఆధునికరించడం జరిగింది. రూ కోట్లలో డబ్బులు ఖర్చు పెట్టి గుడిని పునఃనిర్మించారు. కానీ అనేక కారణాలవల్ల గుడిని పునః ప్రతిష్ట కార్యాన్ని వాయిదా వేస్తూ వస్తున్నారు గుడిని గోపురాన్ని వేరు చేయడం ద్వారా దారి సమస్య ఏర్పడి గుడి పునః ప్రతిష్ట కార్యం ముందుకు సాగడం లేదు దీనికి సంబంధిత అధికారులు కూడా ఎటువంటి చర్యలు తీసుకోకుండా సమస్యను దాటేవేయు ధోరణితో ముందుకు వెళుతుండడం శోచనీయం. అంతే కాకుండా దేవాదాయ భూములను ఆలయ అధికారులు స్వాధీనం చేసుకోవడం లో విఫలమౌచున్నారు. ఇలా గుడిని పునః నిర్మించి ప్రాణ ప్రతిష్ట చేయకుండా వదిలేయడం వలన చౌడేపల్లి గ్రామంలో అనేక అనర్థాలు మరియు మరణాలు సంభవిస్తున్నాయని స్థానిక ప్రజలు మాట్లాడుకొనుచుండటం శోచనీయం. కావున ఇప్పటికైనా గ్రామంలోని ఊరి పెద్దలు, నాయకులు అధికారులు దీనికి పరిష్కారం చూపించాలని గ్రామస్తులు విన్నవించుకొనుచున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి గుడ్‌మార్నింగ్ తిరుపతి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కూటమి తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి జనసేన ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆరణి శ్రీనివాసులు ప్రజా సమస్యల పరిష్కారానికి గుడ్ మార్నింగ్ తిరుపతి అంటూ నూతన విధానానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా బుధవారం టీటీడీ పరిపాలన భవనంలో వాకర్స్ అసోసియేషన్‌తో మమేకమై నడుస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే ఆరణి తమ వద్దకు వచ్చి సమస్యలు అడిగి తెలుసుకోవడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. గతంలో ఏ ఎమ్మెల్యే ఈ విధంగా ప్రజలతో మమేకం కాలేదన్నారు. ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులును వాకర్స్, ప్రజలు అభినందించారు. అలాగే పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. వీటిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో చర్చించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన, వాకర్స్ నాయకులు ఆర్కాట్ కృష్ణప్రసాద్, సింగంశెట్టి సుబ్బరామయ్య, బెల్లంకొండ సురేష్, దేవరాజులు, కె.వి.రమణయ్య, కృష్ణారెడ్డి, రఫీ, దాము, కేశవులు, వెంకట కృష్ణ పాల్గొన్నారు.



# శ్రీవారిని దర్శించుకున్న కేంద్ర సహాయ మంత్రి ఎస్‌పి సింగ్ బఘెల్

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల వేంకటేశ్వర స్వామి వారిని కేంద్ర సహాయ మంత్రి ఎస్ పి సింగ్ బఘెల్ దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపీ విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానం తరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.



# శ్రీవారి సేవలో తెలంగాణ ఎమ్మెల్యే గంగుల కమలాకర్

తిరుమల వెంకటేశ్వర స్వామి వారిని తెలంగాణ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపి విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు.

# శ్రీవారి సేవలో రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

తిరుమల శ్రీనివాసుడిని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపీ విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ప్రజలందరూ బాగుండాలని కోరుకున్నట్లు తెలియజేసారు.



# వైకాపా అక్రమాలపై శ్వేత పత్రం విడుదల

**టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ వెంకటీల**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** గత ఐదు సంవత్సరాలు వైకాపా ప్రభుత్వం చేసిన అరాచకాలు అక్రమాలపై టిడిపి కూటమి ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేస్తున్నామని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ వెంకటీల పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఐదు సంవత్సరాల అక్రమాలు దోపిడీలపై ప్రజలకు వాస్తవాలు తెలియజేయడంలో భాగంగా టీడీపీ కూటమి ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేస్తున్నామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో దాదాపు 1.75 లక్షల ఎకరాల భూఆక్రమణలు జరిగాయని వాటివిలువ రూ.35,576కోట్లు పైచిలుకు ఉంటుందని, ఇళ్లపట్టాల పేరుతో 10వేల ఎకరాలు భూమి, ఇసుక దందాలో రూ.9,750కోట్ల దోచుకున్నారన్నారు. వైకాపా ప్రభుత్వం తీసుకువచ్చిన అత్యంత భయంకరమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జీవో 512ను టీడీపీ కూటమి పార్టీ అధికారం లోకి వచ్చిన తక్షణమే రద్దు చేయడం జరిగిందని. ఇంతటి ప్రమాదకరమైన చట్టాన్ని దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రాలు సైతం అమలు చేయలేదని నల్ల చట్టం లోని లొసుగులను గ్రహించిన జగన్ రెడ్డి ప్రభుత్వం జీవో 512ను జారీ చేసి అక్రమాలను సక్రమంగా మార్చే ఆయుధంగా నల్లచట్టాన్ని వాడుకున్నారన్నారు. గుజరాత్ రాష్ట్రంలో అమలులో ఉన్న ల్యాండ్ గ్రాబింగ్ చట్టం ను అమలు చేయడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నామని ఇక్కడా తెస్తాం. పేదలకు గృహ వసతిలో భాగంగా కల్పించే హౌసింగ్ కాలనీ ఎక్కడ ఉంచాలో వైసీపీ నేతలే నిర్ణయించేవారు. అందుకు పథకం ప్రకారం ముందే స్థలం కొని మరల ప్రభుత్వానికి అధిక ధరకు అమ్మి. అనేక రెట్ల పరిహారం కొట్టేశారు. తక్కువ ధరకు రైతుల నుంచి భూములను కొనుగోలు చేసి ఎక్కువ ధరకు ప్రభుత్వానికి ఇళ్ల స్థలాల కోసం అమ్మిన వైసీపీ నేతల భాగోతాల గురించి సాక్షాధారాలతో సహా శ్వేతపత్రంలో పొందుపరచడం జరుగుతుందన్నారు. విశాఖలో రామానాయుడు స్టూడియో భూములు, వృద్ధాశ్రమానికి ఇచ్చిన హయగ్రీవ భూములను, తిరుపతి, రేణిగుంటలోని మఠం భూములను, పుంగనూరులో 582 ఎకరాలను దోచేశారు. దశపల్లా భూములను కొట్టేసి ఇళ్లు కట్టారు. చిత్తూరు నియోజకవర్గంలో 782 ఎకరాలు, ఒంగోలులో నకిలీ పత్రాలతో రూ.101 కోట్లల ఆస్తి కాజేసేందుకు యత్నించారు. వీటిపై విచారణ చేపడతాం. 13,800 ఎకరాల అవ భూములను వైసీపీ వేతలకు ధారాదత్తం చేశారని, తక్కువ ధరకు 40 వేల ఎకరాలు కొని అధికారులను బెదిరించి భూములకు పట్టాలు తెచ్చుకుని వాటిలో భవనాలు నిర్మించుకున్నారు. రుషికొండలో రూ.500 కోట్లతో ప్యాలెస్ నిర్మించి ప్రజాధనాన్ని వృధా చేశారు. భూహక్కు పత్రం పేరుతో ప్రచారానికి రూ.13 కోట్లు ఖర్చు చేశారు. భూముల రీసర్వే పేరుతో పాస్‌బుక్‌లపై జగన్ చిత్రం ముద్రించుకున్నారన్నారు. వైసీపీ జిల్లా కార్యాలయాల కోసం రెండేసి ఎకరాలను నామమాత్రపు రుసుముతో 33 ఏళ్ల లీజుకు ఇచ్చుకున్నారు. మొత్తం రూ.300కోట్ల విలువైన భూమిని కేటాయించుకున్నారు. ఉచిత ఇసుక విధానాన్ని రద్దుచేసి నూతన ఇసుక విధానం పేరుతో 20వేల మంది కార్మికులు భవన నిర్మాణ రంగాన్ని జగన్ రెడ్డి ప్రభుత్వం కుప్పకూల్చింది. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో ఉన్న విధులను సైతం వైసీపీ నాయకులు వదిలి పెట్టలేదన్నారు. గృహ నిర్మాణ శాఖకు సరఫరాల పేరుతో 58లక్షల టన్నుల ఇసుకను మింగేశారు. జేపి. వెంచర్స్ చెల్లించవలసిన మొత్తం నుంచి రూ.800కోట్లు మినహాయించారన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, టిడిపి రాష్ట్ర బీసీసెల్ అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, రాష్ట్ర వాణిజ్యవిభాగ అధికార ప్రతినిధి వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

# ఏనుగుల గుంపు బీభత్సం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని శెట్టిపేట గ్రామపంచాయతీలో రాత్రి దాదాపు 13 ఏనుగులు బీభత్సం సృష్టించాయి. శెట్టిపేట పంచాయతీ అజ్జప్పల్లికి చెందిన పాలేసిరెడ్డి వారి వెంకట్రమణారెడ్డికి చెందిన టమాట, వంగ, మొక్కజొన్న పంటలను పూర్తిగా ధ్వంస్వం చేశాయి. వెంకట్రమణా రెడ్డి దాదాపు అర ఎకరంలో గల టమాటా చెట్లను పూర్తిగా ధ్వంసం చేశాయి. చేతికందొచ్చిన పంటను ఏనుగులు తొక్కివేయడంతో దాదాపు రెండు లక్షలు నష్టం వాటిల్లిందని రైతు వెంకట్రమణా రెడ్డి అన్నారు. అలాగే అతని పక్క పొలంలో గల కొత్తపల్లికి చెందిన వెంకట రెడ్డికి చెందిన టమాట పంటను కూడా ధ్వంసం చేశాయి. అజ్జప్పల్లి డి.గోపాల్ రెడ్డికి చెందిన కొబ్బరి చెట్లు, టమాట తోట, బొప్పాయి చెట్లను పూర్తిగా ధ్వంసం చేశాయి. అయితే రాత్రులలో ఏనుగులు ఈ విధంగా దాడులు చేస్తున్నాయి. అయితే పగటి పూట ఇలాంటి దాడులు చేస్తే ప్రాణనష్టం సంభవిస్తుందని స్థానికులు చెబుతున్నారు. అంతే కాకుండా ఎవరి పంటలైతే నష్టం చేశాయో వాటిని రెవెన్యూ, అటవీ సిబ్బంది పంట నష్టం అంచనా వేసి నష్టపరిహారం మంజూరీ చేయాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.



# ముళ్ళపోదల్లో వెళ్లిన ఆర్టీసీ బస్సు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** శాంతిపురం మండలం రాళ్ళబూదుగూరు వద్ద ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి ముళ్లపొదల్లోకి దూసుకెళ్లింది, కుప్పం ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు కుప్పం నుండి కర్ణాటక రాష్ట్రం కేజీఎఫ్‌కు ప్రయాణికులతో వెళ్తుండగా పెట్రోల్ బంకు దగ్గర ఉన్న మలుపు వద్ద ద్విచక్ర వాహనదారుడు అతివేగంగా రావడంతో ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి డ్రైవర్ చాకచక్యంగా ప్రయాణికులకు ఎలాంటి ప్రాణాపాయం లేకుండా రోడ్డు పక్కనున్న ముళ్ళపొదలలోకి పోనిచ్చాడు. ప్రయాణికులకు తేలికపాటి గాయాలతో తప్పించుకున్నారు. ఎస్కార్ట్ సహాయంతో బస్సును చెట్లపొదల నుండి బయటికి తీశారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## అమ్మవారి సేవలో కేంద్ర సహాయ మంత్రి ఎస్పీ సింగ్



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని కేంద్ర మత్స్య, పశు సంవర్ధక, డైరీ, పంచాయితీ రాజ్ శాఖ కేంద్ర సహాయ మంత్రి ఎస్‌పి.సింగ్ బఘెల్ బుధవారం దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న కేంద్ర మంత్రికి ఆల య అధికారులు వారికి ఘన స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ముందుగా ఎస్‌పి సింగ్ బఘెల్ ధ్వజస్తంభానికి మొక్కులు తీర్చుకున్న అనంతరం శ్రీపద్మావతి అమ్మవారినీ దర్శించుకున్నారు. అర్చకులు శేష వస్త్రం బహుకరించగా ఆశీర్వాద మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ రమేష్, సూపరింటెండెంట్ శేషగిరి, ఆలయ ఇన్స్పెక్టర్లు ప్రసాద్, గణేష్ ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి మిట్ట గంగ జాతరలో ఎమ్మెల్యే వీఎం థామస్



**ఎస్‌ఆర్‌పురం మేజర్‌న్యూస్:** ఎస్‌ఆర్ పురం మండలం 49 కొత్తపల్లి మిట్ట గంగమ్మ జాతరకు గంగాధర నెల్లూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఎమ్మెల్యే డాక్టర్ థామస్‌కి నాయకులు అపూర్వ స్వాగతం పలికారు గంగమ్మ అమ్మవారి ఊరేగింపు వాహనంపై ఎమ్మెల్యే థామస్ డ్రైవర్ అవతారమెత్తి గంగమ్మ అమ్మవారి కి ప్రత్యేక అభిషేకం చేశారు అమ్మవారిని వివిధ పుష్పాల అలంకరణతో సుందరంగా తీర్చిదిద్ది ఘనంగా అమ్మవారి ఊరేగింపు జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు బాలాజీ నాయుడు గురునాథం జీవన్ కుమార్ సతీష్ యోగి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మధు పారడైజ్ ఎంసీ హెూటల్ ప్రారంభం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** స్థానిక తిరుమల బైపాస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన మధు ప్యారడైస్ ఎంసీ హెూటలను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం, జనసేన బీజేపీ నాయకులు హాజరై మధు కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలు గుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, సీనియర్ నాయకులు పులుగోరు మురళి కృష్ణరెడ్డి, మబ్బుదేవ నారాయణరెడ్డి, నవీన్‌కుమార్‌రెడ్డి, కోలా ఆనంద్, రాజారెడ్డి, ఈతమాకులా హేమంత్ యాదవ్, దొడ్డ రెడ్డి రామకృష్ణ రెడ్డి, పొలకల మల్లికార్జున్, అన్నా అనిత, కిరణ్ రాయల్, కీర్తన సుమన్ రాయల్, ముని యాదవ్, బాల సుబ్రహ్మణ్యం రెడ్డి, భరణి యాదవ్, మహేష్ పాల్గొన్నారు.

## అంబేడ్కర్ విగ్రహాన్ని అవమానించడం పాలకులకు తగదు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నగర నడిబొడ్డున ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగానున్న డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహంకు తను ప్రచారం కోసం పైక్లీలు కట్టి అవమాన పరచడం పాలకులకు తగదని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా దక్షిణభారత రాష్ట్ర అధ్యక్షుడు పి. అంజయ్య తెలిపారు. అంబేద్కర్ విగ్రహం కనిపించకుండా వెలసిన పైక్లల నేపథ్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కలుద్దాం.... ఫ్లెక్సీలు తొలిగిద్దాం కదిలిరండి పిలుపుతో ఆ బుధవారం సాయంత్రం అంబేద్కర్ విగ్రహం చుట్టూ వెలిసిన ఫ్లెక్సీలు తొలగించే కార్యక్రమం చేపట్టి తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంత మంది వ్యక్తిగత ప్రచారం కోసం వారి బొమ్మల్ని ఫ్లెక్సీల రూపంలో అంబేద్కర్కు అడ్డుగా కట్టడం అంటే రాజ్యాంగ ఉల్లంఘనేనన్నారు. ప్రజాప్రతినిధులైన వారు రాజ్యాంగంపైన ప్రమాణం చేసి బాధ్యతలు స్వీకరిస్తారన్నారు. భవిష్యత్తులో అంబేద్కర్ విగ్రహం వద్ద ఎలాంటి ఫ్లెక్సీలు కట్టకుండా చర్యలుర తీసుకోవాలన్నారు. భవిషత్లో ఇలాంటి చర్యలు జరగకూడదని హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ భవన్ కమిటీ ప్రతినిధి డాక్టర్ గోపి పాల్గొన్నారు.

## నగరంలో ముమ్మరంగా వాహనాలు తనిఖీ



**తిరుపతి బ్యూరో మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నగరంలో ద్విచక్ర వాహనాలను పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. బుధవారం తిరు పతి రూరల్ పోలీస్ స్టేషన్ సిఐ తమీమ్ అహ్మద్ ఆధ్వ ర్యంలో తుమ్మలగుంట ఉప్పరపల్లి బైపాస్ ప్రాంతా లలో వాహనాల రికార్డులను పరిశీలన చేశారు. తనిఖీలలో రికార్డులు లేని వాహనాలకు జరిమానా విధిం చారు. రోడ్డు మొదట ప్రమాణాలు పాటించాలని వాహనదారులకు సూచించారు. నిరంతరం వాహనాల తనిఖీ చేపట్టనున్నట్లు సిఐ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై షేక్షావలి తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# విజ్ఞానంతో హక్కులు సాధించుకుందాం

### - కేంద్ర మంత్రి ఎస్పీసింగ్ బఘేల్ పిలుపు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నమ్మకానికి మారుపేరుగా నిలిచి కురుబకులబంధువులు ఐక్యత, విజ్ఞానంతో హక్కులను సాధించుకోవాలని కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, డెయిరీ, పంచాయితీరాజ్ శాఖ సహాయ మంత్రి ఎస్పీసింగ్ బఘేల్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ కురబ. కురుమ, కురువ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జబ్బాల శ్రీనివాసులు ఆధ్వర్యంలో బుధవారం తిరుపతిలోని ఎస్‌ఆర్ కన్వెన్షన్ హాల్లో కురుబ సామాజిక వర్గ ప్రజాప్రతినిధుల సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి ఎస్పీ.సింగ్ బఘేల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రధాని మోదీ చెబుతున్నట్లుగా భారతదేశం వికసిత్ భారత్ వైపు పయనిస్తోందన్నారు. ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని తెలిపారు. దేశంలో కురుబలు అత్యధిక జనాభా ఉన్నా రాజకీయం రంగవైపు చాలా తక్కువ అని తెలిపారు. కురబలు బాగా చదివిత విజ్ఞానవంతులైగా ఎదగి నప్పుడే కురబ సామాజిక వర్గం అభ్యున్నతి సుసాధ్యమన్నారు. సాధించాలనే సంకల్పం, సేవ చేయాలనే లక్ష్యంతో నిరంతరం శ్రమించడంతో నేడు తాను రాజకీయంగా ఎదగ కలిగానని తెలిపారు. కురుబ సామాజిక వర్గం దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో జనాభా ప్రతిపదికన సీట్లు సాధించి తద్వారా రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలోని కురబ సామాజిక ప్రజాప్రతినిధులను ఒక వేదికపైకి తీసుకొచ్చి సత్కరించడం అభినందనీయమన్నారు. కురబల సంక్షేమం కోసం తన వంతు సహకారం అందిస్తానని స్పష్టం చేశారు. రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ నీతి, నిజాయితీగా మారుపేరుగా నిలిచిన సామాజిక వర్గం కురబ కుల బంధువలన్నారు. బీసీల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తోందన్నారు. కోట్ల రుణాలు ఎగ్గొట్టిన కార్పొరేట్ కు కొమ్ము కాసే ప్రభుత్వాలు బీసీల సంక్షేమం పట్ల చిన్నచూపుతో దగా చేస్తున్నారన్నారు. బీసీలలోని అన్ని కులాలకు రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వంపై పోరాడుతున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యహరిస్తున్నారని వాపోయారు. ఈనేపథ్యంలో కురబలు ప్రతి విద్యావంతులుగా చైతన్య వంతులై ఐక్యతతో ముందడుగు వేస్తూ సామాజికాభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయ ఎదుగుదలతో హక్కులు సాధించి అభివృద్ధి పథంలో పయనించాలని కోరారు. అనంతరం వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన కర్ణాటక మాజీ మంత్రి రేవన్న, కర్ణాటక ఎంపీ బసవరాజ్, గుజరాత్ రాజ్యసభ బాయాబు బాయ్లును ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ కురబ, కురుమ, కురవ సంఘం నాయకులు రెడ్డికుమార్, మంగిరెడ్డెప్ప, గుండ్లూరు శ్రీనివాసులు, రుయా మల్లి వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, కురబలు కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి లో ట్రాఫిక్ నియంత్రణకు పటిష్టమైన చర్యలు

### - తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి సబ్ డివిజన్ పరిధిలో ఆకస్మికంగా తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ చేయడమే ప్రథమ కర్తవ్యం. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచి సేవలు అందించాలి. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులను నిర్వర్తించాలన్నారు. బుధవారం ఎస్పీ శ్రీకాళహస్తి సబ్ డివిజన్ పరిధిలోని శ్రీకాళహస్తి వన్ టౌన్, టూ టౌన్, రూరల్, తొట్టంబేడు పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.



శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ చేయడంలో స్థానిక సమస్యలు, సవాళ్లను గురించి స్థానిక పోలీసు అధికారుల ద్వారా క్షుణ్ణంగా తెలుసుకొని, అమలు చేయవలసిన కార్యాచరణను దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విలేకరులతో మాట్లాడుతూ డిఎస్‌పి కార్యాలయం శ్రీకాళహస్తి టూ టౌన్ పోలీస్ స్టేషన్ భవన సముదాయం ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నది. త్వరలో ఆ నిర్మాణాలను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. పోలీస్ క్వార్టర్స్ లో కూడా రాబోయే కాలంలో అవసరాన్ని బట్టి కొత్త భవనాల నిర్మాణంపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామన్నారు. శ్రీకాళహస్తి దేవాలయం అధికారులతో సమన్వయం చేసుకొని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని దేవాలయంలో నేర నియంత్రణ చేయాలని ఆదేశించారు. పట్టణంలో మెరుగైన ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం రాబోయే కాలంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయుటకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు సబ్ డివిజన్లో వున్నా సిబ్బంది తీసుకొని ట్రాఫిక్ నియంత్ర చేయాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి డిఎస్పి ఉమామహేశ్వర్‌రెడ్డి సిఐలు నరసింహారావు శ్రీకాళహస్తి వన్ టౌన్, అజయ్ కుమార్ శ్రీకాళహస్తి రూరల్, శ్రీకాళహస్తి సబ్ డివిజన్ ఎస్‌ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళ యూనివర్సిటీలో జాతీయ సెమినార్ ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, మహిళా అధ్యయన కేంద్రం, ఎస్వీ యూనివర్సిటీ విద్యా విభాగము, ఇండియన్ అడల్ట్ ఎడ్యుకేషన్ అసోసియేషన్, న్యూఢిల్లీ వారి సంయుక్త ఆధ్వర్యంలో జాతీయస్థాయి సెమినార్ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 పాత్ వే ఫర్ ద ట్రాన్స్ఫర్మేషన్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ స్టేటస్, చాలెంజ్స్ రెండు రోజులు పాటు నిర్వహించే సెమినార్ బుధవారం ఘనంగా ప్రారంభించారు. సెమినార్ థీమ్ ను డాక్టర్.డి ఉమాదేవి వివరించారు. భారత దేశంలో నైపుణ్యాలతో కూడిన విద్య చాలా అవసరమని, ఎన్ ఈ పి 2020లో సామాజిక అవసరాలతో కూడిన విద్య పాలసీలు తీసుకురావలసిన ఆవశ్యకత ఈ సెమినార్ ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రొఫెసర్.ఎల్. రాజా ఫార్మల్ డీన్, జి ఆర్ ఐ ప్రెసిడెంట్ ఐ ఏ ఈ ఏఈ కార్యక్రమానికి ప్రెసిడెంట్ గా వ్యవహరించారు. ఆయన నైపుణ్యాలు, సాధికారత ట్రాన్స్ఫర్మేషన్ గురించి తెలిపారు. డాక్టర్. పార్థసారథి,అసిస్టెంట్ డైరెక్టర్ భారతి దాసన్ విశ్వవిద్యాలయంఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉన్నారు. ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు భారతదేశంలో విద్యా వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించారు. విద్యకి బడ్జెట్ ఎక్కువ కేటాయించాలని అప్పుడే దేశం అభ్యున్నతి స్థాయిలో ఉంటుందన్నారు. కే సి. చౌదరి, అడ్వైజర్, ఐ ఏ ఈ ఏ, న్యూఢిల్లీ మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో విద్య నేర్చుకోవడానికి వయస్సుతో సంబంధం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సావనీరు రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమానికి జాతీయస్థాయిలో భారత దేశంలోని మహారాష్ట్ర, గుజరాత్, వెస్ట్ బెంగాల్, కేరళ,ఢిల్లీ నుంచి వివిధ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

